ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఎడివిటి ఫీచర్ - తిరుపతి

ప్రమాణస్వీకార మహోత్సవ

ప్రత్యేక సంచిక

టిటిడి బోర్డు పాలక మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి

10.08.2023 గురువారం

తండ్రీ కొడుకుల వద్ద అరుదైన అవకాశం

'కరుణ'కు 'శ్రీవారి' కటాక్షం



జగన్మోహన్‌రెడ్డితో కరుణాకరరెడ్డి

- నేడు టిటిడి బోర్డు ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం
- 'భూమన'కు అభినందనల వెల్లువ



వైవి సుబ్బారెడ్డితో కరుణాకరరెడ్డి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీ వేంకటేశ్వరుడికి సేవచేసే భాగ్యం దక్కడం అత్యంత అరుదు. అదే రెండో పర్యాయం ఆ స్వామికి సేవ చేయడమంటే నిజంగా అదష్టమే. ఈ అరుదైన అవకాశం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి దక్కింది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిగా ఉన్నపుడు తండ్రి హయాంలోనూ, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొడుకు హయాంలోనూ భూమన టీటీడీ ఛైర్మన్‌గా నియమితులవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మరోమారు నియమితులయ్యారు. తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్న భూమన ఛైర్మన్‌గా బాధ్యతలు గురువారం ఉదయం స్వీకరించనున్నారు. 2006–2008 మధ్య కాలంలో టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నారు. సంస్కరణలకు మారుపేరుగా భూమన ముద్ర వేసుకున్నారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చి టీటీడీ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేశారు. ఇందులో కొన్ని విశేష ఆదరణ పొంది దేశవిదేశాల్లోనూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకున్నాయి.

'దళిత గోవిందం'తో సామాన్యులకు దగ్గరై

దళిత గోవిందం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అసమానతలు, అంటరానితనాన్ని నిర్మూలించడానికి భూమన నడుంబిగించారు. దళితవాడల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించి దేవుడి వద్ద అందరూ సమానమనే భావన సమాజానికి

వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కరుణాకర్‌రెడ్డి

చాటిచెప్పారు. కల్యాణోత్సవాలు సైతం నిర్వహించారు. అప్పట్లో ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పేదలైన

2లో

కుటుంబ సభ్యులతో పూజలు చేస్తున్న కరుణాకర్‌రెడ్డి



కరుణాకర్‌రెడ్డికి అభినందనల వెల్లువ

విశ్వహిందూ పరిషత్ అభినందనలు

టిటిడి నూతన ఛైర్మన్‌గా నియమితులైన తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డిని విశ్మహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు వై,రాఘవులు అభినందించారు. ఈ మేరకు పద్మావతిపురంలోని భూమన నివాసం వద్ద బుధవారం సాయంత్రం గౌరవ పూర్వకంగా కలిసారు. దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

చిల్లీస్ అంజి సన్మానం

బుధవారం కరుణాకర్‌రెడ్డి నివాసంలో చిల్లీస్ అండ్ రెస్టారెంట్స్ హోటల్ అధినేత చిల్లీస్ అంజి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలతో, శాలువతో ఘనంగా సత్కరించారు. కరుణాకర్‌రెడ్డి మరెన్నో ఉన్నత పదువులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో చిల్లీ అంజితో పాటు కార్పొరేటర్ ఎస్‌కె బాబు, చేజర్ల మురళి,రాజా పాల్గొన్నారు.

రెండోసారి సేవచేయడం అదృష్టం : ఎం.నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్

తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనూ, కొడుకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలోనూ ఆ దేవదేవునికి సేవ చేసే భాగ్యం కరుణాకర్‌రెడ్డికి లభించడం పూర్వజన్మ సుకృతం. మరెన్నో పదవులు అలంకరించి దేవదేవుని కృపకు పాత్రులై మరెన్నో సంస్కరణలను తిరుమలలో తీసుకొచ్చి సామాన్యుల సేవలో తరించాలి.

సంస్కరణలకు మారుపేరు : కోదండరామిరెడ్డి, తిరుమల

గతంలో భూమన కరుణాకరరెడ్డి అనేక సంస్కరణలు తీసుకొచ్చి టీటీడీ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేశారు. ఇందులో కొన్ని విశేష ఆదరణ పొంది దేశవిదేశాల్లోనూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకున్నారు. కల్యాణోత్సవాలను విశ్వవ్యాప్తం చేశారు.

'దళిత గోవిందం' పేరుతో సామాన్యుల దగ్గరకు : శివకుమార్‌రెడ్డి, టిటిడి కాంట్రాక్టర్

దళిత గోవిందం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అసమానతలు, అంటరానితనాన్ని నిర్మూలించడానికి భూమన నడుం బిగించారు. దళితవాడల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించి దేవుడి వద్ద అందరూ సమానమనే భావన సమాజానికి చాటిచెప్పారు.

కల్యాణోత్సవాలను విశ్వవ్యాప్తం చేశారు శేషాద్రి, టిటిడి కాంట్రాక్టర్

కల్యాణోత్సవాలను విశ్వవ్యాప్తం చేశారు. అప్పట్లో ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పేదలైన శ్రీవారి భక్తులు వివాహాన్ని చేయలేని స్థితిలో ఉన్న వారి కోసం కల్యాణమస్తు అనే బహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ప్రత్యేక క్యూలైన్ ఆయన చలవే వేణుగోపాల్‌నాయుడు, టిటిడి కాంట్రాక్టర్

ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఏడాదిలోపు చంటి పిల్లలు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా శ్రీవారి దర్శనం కల్పించారు. ఈ క్యూలైన్ల వల్లే చంటిబిడ్డలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇప్పటికీ ప్రత్యేక క్యూలైన్లలో శ్రీవారిని త్వరితగతిన దర్శించుకుంటున్నారు.

ఎస్వీబీసీ భక్తి ఛానల్ ఆయనవల్లే : మారుతినాయుడు, టిటిడి కాంట్రాక్టర్

శ్రీవారి వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటేలా 2007లో ఎస్వీబీసీ భక్తి చానల్‌ను స్థాపించారు. ఇది దినదినాభివద్ధి చెంది ప్రస్తుతం నాలుగు భాషల్లో భక్తులకు శ్రీవారి వైభవాన్ని ప్రసారం చేస్తోంది. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా భక్తులకు చేరువయ్యింది.

ఎన్నో సంస్కరణలు తెచ్చారు : శ్రీనివాస్ కుమార్, టిటిడి కాంట్రాక్టర్

చైతన్య రథయాత్ర, ఎస్వీబీసీ చానల్ ఏర్పాటు, విద్యాధన పథకం, టీటీడీ స్కూల్ పిల్లలకు ఉచిత పుస్తకాలు, మహిళా క్షురకులు, షెడ్యూల్ కులాలకు చెందిన వారికి అర్చకులుగా ట్రైనింగ్, ఉచిత లడ్డూ, శ్రవణం ప్రాజెక్ట్, పీఠాధిపతులతో ధార్మిక సదస్సులు, రాజంపేట సమీపంలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఇలా.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు.

ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు : శుభగిరి టిటిడి కాంట్రాక్టర్

చైతన్య రథయాత్ర, ఎస్వీబీసీ చానల్ ఏర్పాటు, విద్యాధన పథకం, టీటీడీ స్కూల్ పిల్లలకు ఉచిత పుస్తకాలు, మహిళా క్షురకులు, షెడ్యూల్ కులాలకు చెందిన వారికి అర్చకులుగా ట్రైనింగ్, ఉచిత లడ్డూ, శ్రవణం ప్రాజెక్ట్, పీఠాధిపతులతో ధార్మిక సదస్సులు, రాజంపేట సమీపంలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఇలా.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు.

మొదటి పేజీ తరువాయి

తండ్రీ కొడుకుల వద్ద అరుదైన అవకాశం

'కరుణ'కు 'శ్రీవారి' కటాక్షం

విశ్వహిందూ పరిషత్ అభినందనలు

శ్రీవారి భక్తులు వివాహాన్ని చేయలేని స్థితిలో ఉన్న వారి కోసం కల్యాణమస్తు అనే బహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఏడాదిలోపు చంటి పిల్లలు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా శ్రీవారి దర్శనం కల్పించారు. శ్రీవారి వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటేలా 2007లో ఎస్వీబీసీ భక్తి చానల్‌ను స్థాపించారు. ఇది దినదినాభివద్ధి చెంది ప్రస్తుతం నాలుగు భాషల్లో భక్తులకు శ్రీవారి వైభవాన్ని ప్రసారం చేస్తోంది. చైతన్య రథయాత్ర, ఎస్వీబీసీ చానల్ ఏర్పాటు, విద్యాదాన పథకం, టీటీడీ స్కూల్ పిల్లలకు ఉచిత పుస్తకాలు, మహిళా క్షురకులు, షెడ్యూల్ కులాలకు చెందిన వారికి అర్చకులుగా ట్రైనింగ్, ఉచిత లడ్డూ, శ్రవణం ప్రాజెక్ట్, పీఠాధిపతులతో ధార్మిక సదస్సులు, రాజంపేట సమీపంలో 108 అడుగుల అన్నమయ్య విగ్రహం ఇలా.. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు.

తండ్రీ కొడుకుల వద్ద...

ముఖ్యమంత్రులైన తండ్రీకొడుకుల వద్ద టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగే అరుదైన అవకాశం భూమనకు దక్కింది. ఆయన వైఎస్ కుటుంబానికి అత్యంత ఆప్తుడు. ప్రజాప్రస్థానం పేరుతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన పాదయాత్రలో చురుగ్గా పాల్గొన్నారు. 2006 నుంచి రెండేళ్లపాటు టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగారు. వైఎస్సార్ మరణానంతరం ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ అభివద్ధికి విశేష కషి చేశారు.

సిఎం జగన్‌ను కలిసిన టిటిడి నూతన ఛైర్మన్

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నూతన ఛైర్మన్‌గా తిరుపతి ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం ఉదయం తిరుమలలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ నేపథ్యంలో తనకు ఈ పదవి కట్టబెట్టినందుకు కృతజ్ఞతగా సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. సిఎంను కలిసిన వారిలో కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్‌రెడ్డి ఉన్నారు.

నేడు బాధ్యతలు స్వీకరణ

టిటిడి బోర్డు ఛైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించనున్నారు. తిరుపతి పద్మావతిపురంలోని ఇంటినుంచి ఉదయం 9.03 గంటలకు తాతయ్యగుంట గంగమ్మను తొలుత దర్శించుకోనున్నారు. 9.40 గంటలకు అలిపిరి గోశాలకు చేరుకుంటారు. 10 గంటలకు తిరుమల చేరుకుంటారు. 11.17 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ చేరుకుంటారు. 11.36-11.44 మధ్య గుడిలోపల ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. అనంతరం 12.30 గంటలకు అన్నమయ్య భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహిస్తారు. అనంతరం 'గెస్ట్‌హౌస్'కు చేరుకుంటారు.

చిల్లీస్ అంజి సన్మానం

సనాతన ధర్మంపై అవగాహన పెంచుకోవాలి

స్వామి బోధమయానంద

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆయుర్వేద వైద్య విద్యార్థులు సనాతన ధర్మంపై అవగాహన పెంచుకుని ధర్మబద్ధంగా నడుచుకోవాలని హైదరాబాదు లోని రామకష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద తెలియజేశారు. తిరుపతిలోని ఎస్వీ ఆయుర్వేద కళాశాలలో బుధవారం సాయంత్రం సనాతన ధర్మంలో విజయ సూత్రాలు అనే అంశంపై స్వామీజీ ఉపన్యసించారు. సనాతన ధర్మంలో చెప్పిన విధంగా బ్రహ్మచర్యం, ఇంద్రియనిగ్రహం, మితాహారం, బాహ్య, అంతర శుద్ధి ద్వారా మనసుశుద్ధి చెంది జ్ఞాపకశక్తి పెంపొందుతుందన్నారు. తద్వారా సమాజంలో వైద్యులుగా చక్కగా కర్తవ్యాన్ని నిర్వహించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరినాథాచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భాగ్యం దక్కడం అత్యంత అరుదు : మునిమోహన్ రెడ్డి, మెడికల్ కాంట్రాక్టర్

తిరుమల శ్రీ వేంకటేశ్వరుడికి సేవచేసే భాగ్యం దక్కడం అత్యంత అరుదు. అదే రెండో పర్యాయం ఆ స్వామికి సేవ చేయడమంటే నిజంగా అదృష్టమే. ఈ అరుదైన అవకాశం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి దక్కింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో భూమన టీటీడీ ఛైర్మన్‌గా నియమితులవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తిరుపతి ఎమ్మెల్యేగా ఉన్న భూమన ఛైర్మన్‌గా బాధ్యతలు నేడు స్వీకరించనున్నారు.

సంస్కరణలకు మారుపేరు భూమన : పళని కుమార్, ఎంపీఎల్ టెంట్ హౌస్, తిరుమల

2006-2008 మధ్య కాలంలో టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగారు. తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మరోమారు నియమితులయ్యారు. సంస్కరణలకు మారుపేరు భూమన గతంలో భూమన కరుణాకరరెడ్డి అనేక సంస్కరణలు తీసుకొచ్చి టీటీడీ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేశారు. ఇందులో కొన్ని విశేష ఆదరణ పొంది దేశ విదేశాల్లోనూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకు న్నాయి. కోవిడ్ లో స్విమ్స్ ఆసుపత్రిలో శాశ్వత జర్మనీ షెడ్లను ఏర్పాటు చేయటంలో కృషి చేశారు.

ఉత్తర భారతీయుల కోసం 'శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం'

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఝులారియా పీఠం తిరుపతిలో నిర్వహించిన మహాలక్ష్మి మహాయాగం సందర్భంగా శ్రీ ఘన్‌శ్యామాచార్యజీ మహారాజ్ ఆధ్వర్యంలో దేవదేవుడి కల్యాణోత్సవాలు ఘనంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుపతి నగరంలోని కొర్ల గుంటలో డి బి ఆర్ హాస్పిటల్ రోడ్ శ్రీ కన్వెన్షన్ ఎదురుగా పురుషోత్తం మాస్ మహోత్సవం సందర్భంగా లోక కళ్యాణార్థం ఝులారియా పీఠం యొక్క ప్రస్తుత గురువు, జగద్గురు రామానుజాచార్య శ్రీ ఝులియపీఠాదిపతి 1008 స్వామీజీ శ్రీ ఘన్‌శ్యామాచార్యజీ మహారాజ్ ఆధ్వర్యంలో 225 కుండల మహాలక్ష్మి మహాయాగం 3వ తేదీ ప్రారంభమై 8న పూర్ణాహుతితో ముగిసింది. భక్తుల కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల వైభవంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి టీటీడీ కార్యనిర్వాహ అధికారి ధర్మారెడ్డి హాజరయ్యారు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. దేవదేవుడి కళ్యాణోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు ఝులారియా పీఠం అందజేశారు.



ఎవి ధర్మారెడ్డికి విరాళం అందిస్తూ...

11 లక్షలు విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానమునకు ఝులారియా పీఠం తరపున ఘన్‌శ్యామాచార్యజీ మహారాజ్ 11 లక్షలను తిరుమల తిరుపతి కార్యనిర్వాహకధికారి ధర్మారెడ్డి కి అందజేశారు.

అయోధ్యలో 2026లో మహాలక్ష్మి మహాయాగం

అయోధ్యలో 2026 లో మహాలక్ష్మి మహా యాగం పురుషోత్తం మాస్ ఝులారియా పీఠం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి మహా యాగం కోఆర్డినేటర్ కుప్పాల గిరిధర్ కుమార్, శ్రీధర్ మహోత్సవ కమిటీ ముఖ్యులు నవీన్ మహేశ్వర, వేణుగోపాల్, సుబాద్ కాకని, మధుసూదన్ ఇమ్మని, కొస్త బీన్, సంజయ్ మదాని పాల్గొన్నారు.

మహాలక్ష్మి మహాయాగం

స్మార్ట్ సిటీ పనులను సమీక్షించిన కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి స్మార్ట్ సిటీ పనులపై బుధవారం సాయంత్రం స్మార్ట్ సిటీ అధికారులతో, పనులు నిర్వహిస్తున్న ఇంజనీర్లతో తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి., నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ చర్చించారు. ఈ సందర్భంగా హరిత ఐఏఎస్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఇప్పటికే ప్రారంభించిన పనుల వేగవంతానికి కృషి చేయాలని, ముఖ్యంగా శ్రీనివాస సేతు పనులను, అదేవిధంగా వినాయకసాగర్ తుది దశ పనులని సెప్టెంబర్ రెండవ వారంలోపు పూర్తి చేసేలా అధికారులు, కాంట్రాక్టర్లు పని చేయాలన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభించి, నెమ్మదిగా జరుగుతున్న పనులపై మాట్లాడుతూ పనులను పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈలు విజయకుమార్ రెడ్డి, దేవిక, గోమతి, మోహన్, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో 'దీర్ఘాయుష్మాన్‌భవ'

కరువు ప్రాంతాల కల్పతరువు

శాస్త్ర సాంకేతిక, విద్య, వ్యవసాయరంగాల్లో మనదేశం గణనీయమైన ప్రగతి సాధించింది. ఫలితంగా పరిశ్రమలు, పట్టణాలు వడి వడిగా వృద్ధిచెందుతున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు, జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులొచ్చాయి. సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతున్నాయి. ఆధునికత పేరుతో అధిక తీపి, ఉప్పు, మసాలాలు నూనెతో తయారుచేసిన ఆహారపదార్థాలు సర్వ సాధారణమై పోతున్నాయి. పర్యవసానంగా స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, కేన్సర్, మానసిక రుగ్మతలు పెరిగిపోతున్నాయి. వీటి నివారణ ఖర్చుతో కూడుకుంది. ఈ వ్యాధుల బారి నుండి తప్పించుకోవడానికి డాక్టర్లు, నిపుణులు ప్రస్తుత ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని సిఫార్సు చేస్తున్నారు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వు పదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని ప్రోత్సహిస్తున్నారు.

కాని, నేడు వ్యవసాయంలోనూ వాణిజ్య పోకడలు ఎక్కువయ్యాయి. మార్కెట్ అవసరాలకు (డిమాండుకు) అనుగుణంగా పంటసాగు సరళి మారిపోతున్నాయి. సంప్రదాయంగా, వర్షాధార ప్రాంతాలలో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర మొదలైన చిరుధాన్యాల సాగు మరుగున పడిపోతున్నది. కాని నేడు వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులు, ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనుటకు వర్షాధార ప్రాంతాలలో చిరుధాన్యాల సాగు ఆశాజనకంగాను, అత్యవసరంగాను కన్పిస్తున్నది.

కరువు ప్రాంతాల కల్ప తరువులు - చిరుధాన్యాలు

చిరుధాన్యాల పంటలు లోతైన వేరు వ్యవస్థ కలిగి ఉండి, బెట్ట పరిస్థితులను బాగా తట్టుకొంటాయి. ఈ పంటల సాగుకు వరి, చెఱకు వంటి పంటల సాగుకు అవసరమయ్యే నీటిలో కేవలం 25-30 శాతం నీరు మాత్రం సరిపోతుంది. ఈ పంటల సాగుకు 250-400 మి.లీ. వర్షపాతం సరిపోతుంది. ఇది వేరుశనగ పంటకు అవసరమయ్యే 450-500 మి.లీ. కంటే తక్కువే. కరువు, బెట్ట పరిస్థితులలో వేరుశనగ వంటి పంటలు ఎండిపోయినా ఈ పంటలు బెట్ట పరిస్థితులను చాలావరకు తట్టుకొని, తిరిగి వర్షాలు పడినప్పుడు పుంజుకొని రైతుకు కొంత వరకు ఆదాయానిచ్చి ఆదుకొంటాయి. ఈ స్థితిలో రైతుకు ఆహార ధాన్యమే కాకుండా, పశువులకు మేతను ఈ పంటలు సమకూరుస్తాయి. అందుకే చిరుధాన్యాలను కరువు ప్రాంతాలకు కల్ప తరువులుగా చెప్పడం అతిశయోక్తి కాదేమో.

తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు

చిరుధాన్యాల పంటలు అతి తక్కువ వర్షపాతంతో లేక నీటి అవసరంతో, సమస్యాత్మక భూముల్లోనూసులభంగా సాగు చేయవచ్చును. ఈ పంటల సాగుకు పెద్దగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం అవసరముండదు. గ్రామస్థాయిలో అందుబాటులో ఉన్న సేంద్రియ ఎరువులతో ఈ పంటలను రైతులు సాగుచేసుకోవచ్చును. కరువు వంటి బెట్ట పరిస్థితులలోనూ రైతుకు కొంతవరకు పంటనిస్తాయి. పంట వేసిన రైతుకు పంట పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఈ పంటల్లో రాదు. పంట బాగా పండినపుడు కూడా, ఈ పంటల ధాన్యాన్ని ఇతర పంటల కంటే ఎక్కువ కాలం నిల్వ చేసుకోవచ్చును. కాబట్టి ధరలేనప్పుడు ధాన్యాన్ని కొంతకాలం నిలువ వుంచి ధర వచ్చినపుడు అమ్ముకునే సౌలభ్యం ఈ పంటలకుంది.

పోషకభాండాగారాలు - చిరుధాన్యాలు

చిరుధాన్యాలలో ప్రజా ఆరోగ్యానికి అవసరమైన పోషకాలన్నీ సమతుల్యంగా కలిగి ఉంటాయి. నిదానంగా జీర్ణమయ్యే పిండి పదార్థములు, పీచుపదార్థము, మాంసకృత్తులు, ఖనిజ లక్షణాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్ చిరుధాన్యాలలో మెండుగా ఉంటాయి. మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి చిరుధాన్యాల కంటే చౌకైన ఆహార పదార్థాలు లేవనే చెప్పాలి.

జీవనశైలి వ్యాధులకు దివ్యఔషధం - చిరుధాన్యాలు

మధుమేహం, స్థూలకాయం, కేన్సర్, గుండెజబ్బులు వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడేవారికి, చిరుధాన్యాల ఆహారం దివ్యఔషధంగా పనిచేస్తుంది. నెమ్మదిగా జీర్ణమయ్యే పిండి పదార్థాల వల్ల మధుమేహం, స్థూలకాయం ఉన్నవారికి ఈ ఆహారం ఎంతో ఉపయోగకరం. ఎక్కువ పీచు పదార్థాలుండడంతో మలబద్ధకం, పేగుల కేన్సర్ వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ ఆహారం చాలా మంచిది. చిరుధాన్యాలలో మెగ్నీషియం, ఇతర ఖనిజ లవణాలు అధికంగా ఉండడం వలన రక్తపోటు, గుండెజబ్బులు కేన్సర్‌లతో బాధపడే వారికి ఈ ఆహారం ఉపశమనాన్ని ఇస్తుంది. చిరుధాన్యాలలో అధికంగా ఉండే 'బి' విటమిను, ఫైటోకెమికల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడమేకాకుండా, కేన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తాయి.

చిరుధాన్యాల సాగులో రైతులకు అవరోధాలు

చిరుధాన్యాలను తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చునని, ప్రజల్లో వీటి వినియోగంపై అవగాహన పెరిగి, వీటికి డిమాండు పెరుగుతున్న విషయం రైతులకు తెలిసినా, రైతులు ఈ పంటల సాగుకు ఎక్కువగా ఆసక్తి కనపరచడం లేదు. ఎందుకంటే చిరుధాన్యాల సాగు సులభమైనప్పటికీ, కోత తర్వాత వీటిని నూర్పిడి చేయడం సమస్యాత్మకంగా రైతులు భావిస్తున్నారు. ఈ పంటల నూర్పిడి కూలీలతో ముడిపడి కష్టంతో కూడుకున్నపని. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ కూలీల అందుబాటు

అంతంత మాత్రంగానే ఉంది. ఉన్న వారు కూడా ఈ పంటల నూర్పిడి పనుల వలన చర్మ, కంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువౌతాయని ఈ పనికి రావడం లేదని రైతులు ఎక్కువగా ఈ పంటల సాగుకు ముందుకు రావడం లేదు. ఈ పంటలను నూర్పిడి చేసే యంత్రాలు అక్కడక్కడ అభివృద్ధి చేసినా, ఈ పంటలను ఎక్కువగా సాగు చేసే చిన్న సన్నకారు రైతులకు ఈ యంత్రాల ధరలు అందుబాటులో లేవనేది రైతుల వాదన. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాస్త్రజ్ఞులు చిరుధాన్యాల నూర్పిడికి సన్న, చిన్న కారు రైతులకు అందుబాటులో ఉండే విధంగా, అన్ని ప్రాంతాలలో చౌకగా, సులభంగా లభించే విధంగా యంత్రాలను రూపకల్పన చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

వాతావరణ మార్పులను తట్టుకొని, ప్రజానీకానికి ఆహార, ఆరోగ్య భద్రతనిచ్చే చిరుధాన్యాల ప్రాముఖ్యతను నేడు అంతర్జాతీయ సమాజం గుర్తించింది. వీటి ప్రాముఖ్యతను రైతులు, వినియోగదారులు మరియు ప్రభుత్వ విధానకర్తలలో అవగాహన కల్పించడానికి భారత దేశ సూచన మేరకు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా" ప్రకటించింది. కాబట్టి వాతావరణ పరిస్థితులను తట్టుకొని, మన రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగి, నేడు ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల యాజమాన్యంలో కీలక పాత్ర పోషించగల చిరుధాన్యాల సాగుకు మరియు వినియోగానికి అందరూ తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం ఉంది.

- మెరుగు భాస్కరయ్య, ఎడిఎ
వ్యవసాయ జిల్లా వనరుల కేంద్రం-తిరుపతి, సెల్: 9701590192

వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా..

- సామాన్య భక్తులకు సౌకర్యాలు - టిటిడి అభివృద్ధికి ఎన్నో నిర్ణయాలు

నాలుగేళ్ల రికార్డు..!

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులుగా వైవి సుబ్బారెడ్డి నాలుగేళ్ల పాటు రికార్డుస్థాయిలో సేవలందించారు. తన హయాంలో సామాన్య భక్తుల సౌకర్యాలు మెరుగుపరచడానికి, టిటిడి అభివద్ధికి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడిరచిన క్లిష్ట పరిస్థితుల్లోనూ దేవస్థానాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా ఆయన చర్యలు తీసుకున్నారు. నాలుగేళ్ల ఆయన హయాంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాల మాలిక.

ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 దర్శనాల రద్దు

గతంలో స్వామివారి బ్రేక్ దర్శనాల్లో చాలా గందరగోళం వుండేది. ఆ ప్రత్యేక దర్శనాల్ని ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 లుగా విభజించి దర్శనం చేయించేవారు. ఇవి భక్తులకు సంతప్తిని కల్గించక సామాన్య భక్తులకూ చాలా ఆలోచనల్ని కల్గించేవి. ఇదంతా విశ్లేషించిన సుబ్బారెడ్డి అధికారం చేపట్టిన వెంటనే వీటిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకొన్నారు. ఈ నిర్ణయం భక్తులకు చాలా ఆనందాన్ని కల్గించింది. దీనివలన వి.ఐ.పి.ల బ్రేక్ దర్శనం నాల్గుగంటల నుండి రెండు గంటలకు తగ్గించారు. అంటే సామాన్య భక్తులు సర్వ దర్శన సమయం మరింత పెరిగి ఎక్కువ మందికి దర్శన భాగ్యం లభిస్తోంది.

రూ.1200 కోట్ల ఉపసంహరణ

గత పాలకులు శ్రీవారి నిధుల్ని ఏ కారణం చేతనో జాతీయ బ్యాంకుల్లో కాకుండా ప్రైవేట్ బ్యాంక్ అయిన 'ఎస్' బ్యాంకులో డిపాజిట్లు చేశారు. కొన్ని వార్తా పత్రికల్లో ఆ బ్యాంకు దివాళా తీయబోతుందన్న వార్తలు వచ్చాయి. విషయం గ్రహించిన సుబ్బారెడ్డి వెంటనే అప్రమత్తమై ఎస్. బ్యాంకులోని 1200 కోట్ల రూపాయల్ని తక్షణమే ఉపసంహరించారు. సుబ్బారెడ్డి సమయస్ఫూర్తి వల్ల 1200 కోట్ల దేవుడి డబ్బు కాపాడబడింది.

విఐపి భక్తుల దర్శన వేళల్లో మార్పు

ప్రతిరోజూ వేకువజామునే ప్రోటోకాల్, వి.ఐ.పి దర్శనాలు వుండేవి. సుప్రభాత సేవల అనంతరం మొదటగా దేవుడి దర్శనం చేసుకోవాలన్న ఆకాంక్ష సామాన్య భక్తుల్లో ఎక్కువగా కన్పించేది. రాత్రంతా క్యూ కాంప్లెక్స్‌లలో మేల్కొని ఎన్నో కష్టాలు పడ్డ తమకు వి.ఐ.పి. బ్రేక్ తర్వాత దర్శనం కల్పించడం చాలా కష్టంగా వుందని సామాన్య భక్తుల ఆవేదనను అర్థం చేసుకొన్న పాలకమండలి బ్రహ్మోత్సవాల అనంతరం వి.ఐ.పి. బ్రేక్ దర్శన వేళల్ని మార్చివేసింది. సామాన్య భక్తులకే పెద్ద పీఠ చేస్తామన్న పాలకమండలి అధ్యక్షులు సుబ్బారెడ్డి అభిమతం మేర ఈ ప్రధాన నిర్ణయం తీసుకున్నారు.

ప్లాస్టిక్ బాటిళ్ళ నిషేధం

తిరుమలను పర్యావరణ శుద్ధిగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు దేవస్థానం ఎన్నో నిర్ణయాల్ని తీసుకొంది. పర్యావరణలో పరిరక్షణలో భాగంగానే తిరుమలలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిళ్ళు వాడకం నిషేధించారు. తాగునీటికి ఇబ్బంది కల్గకుండా తిరుమల అంతటా, వసతి గహాల్లోను ఆర్.ఓ వాటర్ అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టారు. భక్తుల్ని గాజు సీసాలు గాని, రాగి చెంబులుకాని, స్టీలు జార్‌లు గాని మంచినీటి కోసం తెచ్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. పవన విద్యుత్‌తో రూ.50 కోట్లు ఆదా చేశారు.

కొత్తగా విద్యుత్ బస్‌లు

వాతావరణ కాలుష్యం నుంచి తిరుమల పవిత్రత, పర్యావరణం, పచ్చదనాన్ని కాపాడటం కోసం వై.వి.సుబ్బారెడ్డి నేతత్వంలోని టీటీడీ ధర్మకర్తల మండలి అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా తిరుమలలో పని చేస్తున్న 35 మంది టీటీడీ అధికారులకు ప్రయోగాత్మకంగా డీజిల్ వాహనాల స్థానంలో విద్యుత్ వాహనాలను అందజేసింది. తిరుపతి -తిరుమల మధ్య నడిచే ఆర్‌టిసి డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్‌లు ప్రవేశపెట్టేలా ఏర్పాటు చేసింది. దాదాపు 18 కోట్ల రూపాయలు విలువ చేసే 10 విద్యుత్ బస్‌లు ప్రారంభించారు. ఈ బస్సులను ప్రముఖ నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ కంపెనీ విరాళంగా ఇచ్చింది.

గుడికో గోమాత

హిందూ సంస్కతిలో గో పూజకున్న ప్రాశస్త్యం అంతా ఇంతా కాదు. ప్రతి హిందువు గోవును గోమాతగా కొలిచి పూజలు చేస్తారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశంతో రాష్ట్రమంతటా 'గుడి కో గోమాత " కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆలయాలు కోరితే టి.టి.డి నే వారికి గోవు, దూడను ఉచితంగా అందిస్తున్నది. సేంద్రీయ పద్ధతిలో గో ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులతోనే స్వామివారికి నైవేద్యం, ప్రసాదాలు సమర్పించాలని 2021 మే 1వ తేదీ నుండి అమలు చేశారు. దేశీయ ఆవు పాలతో తయారు చేసిన పెరుగును చిలికి వెన్న తీసి నవనీత సేవను సైతంనారంభించారు.

శ్రీ వేంకటేశ్వర సప్త గో ప్రదక్షిణ మందిర సముదాయం అలిపిరిలో ...

భక్తులందరికీ గోవిందుని, గో విశిష్ఠతను తెలియజేసేందుకు భగవంతుడి పాదాల చెంత అలిపిరిలో సప్త గో ప్రదక్షిణ మందిరాన్ని ఏర్పరిచారు. తిరుమలకు నడకదారిలోనూ, వాహనాల్లోనూ వెళ్ళే భక్తులందరూ ముందుగా సకల దేవతా స్వరూపమైన గోమాతను దర్శించుకొని తర్వాత స్వామివారిని దర్శించుకొనేందుకే ఈ మందిరం నిర్మించారు. ముఖ్యమంత్రి (జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ మందిరం 2021 అక్టోబరు 11న ప్రారంభించారు.

దేవుడికి వాడిన పుష్పాలతో అగరబత్తుల తయారీ

ప్రతిరోజు శ్రీనివాసుడిని రకరకాల పూలతో అలంకరిస్తారు. వాడి వేసిన పూలు రోజూ టన్నుల కొద్దీ వధాగా పారేయాల్సి వచ్చేది. కానీ అలా పడేయకుండా సుబ్బారెడ్డి వాటితో సుగంధపరిమిళ భరితమైన అగరుబత్తులను తయారు చేయడం 2021 సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ఆరంభించారు. దేశంలోనే మొదటిసారి ఇలా దేవుడికి పెట్టిన పూలతో అగరబత్తులను తయారుచేసే ప్రక్రియ తిరుమల ఆలయంలోనే ఆరంభమైది. బెంగుళూరుకు చెందిన దర్శన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ఏడు కొండలకు సంకేతంగా 7 బ్రాండ్లతో ఈ అగరబత్తులను విక్రయిస్తున్నది. ఈ అగర్‌బత్తీల నిర్మాణంలో దాదాపు 500 మంది మహిళలుకు ఉపాధి కూడా లభిస్తున్నది. డ్రైఫ్లవర్ టెక్నాలజీని వాడకంలోకి తెచ్చారు.

కోవిడ్ కష్టకాలంలో....

కోవిడ్ మహమ్మారి ప్రపంచమంతా కరాళనత్యం చేసి లక్షలాది మందిని పొట్టన పెట్టుకొంది. ఆ ప్రభావం భారతదేశం పైన, మన ఆంధ్రప్రదేశ్ పైనా తీవ్ర ప్రభావం చూపింది. అలాంటి విపత్కర పరిస్థితుల్లో టి.టి.డి ఛైర్మన్ సుబ్బారెడ్డి నేతత్వంలోని పాలకమండలి భాదితుల్ని అక్కున చేర్చుకొంది. భారత దేశంలోని ఏ దేవాలయం కూడా చేపట్టని మహత్తర కార్యక్రమం మన టి.టి.డి చేపట్టింది.కోవిడ్ కాలంలో తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఉపాధి లేక ఆకలితో అలమటిస్తున్న కార్మికులకు దాదాపు 40 లక్షలకు పైగా అన్నం ప్యాకెట్లను ఉచితంగా పంపిణి చేశారు. మనుషులకే కాకుండా తమ గో సంరక్షణశాల ద్వారా తిరుపతిలోని వీధి పశువులకు కూడా తగిన మేత అందించారు. జూపార్క్‌లోని వన్యప్రాణుల సంరక్షణకు కూడా దేవస్థానం

5లో



ఎంతో సహాయమందించింది. ఇందుకు గాను రూ.50 లక్షలకు పైగా ఖర్చు చేశారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, గోవింద రాజస్వామి సత్రాల్ని కోవిడ్ కేర్ సెంటర్లుగా మార్చి ప్రభుత్వానికి అందచేసి కోవిడ్ బాధితుల జీవితాల్లో వెలుగు నింపిన మహా గొప్ప వ్యక్తి పాలకమండలి అధ్యక్షులు సుబ్బారెడ్డి. ఇవన్నీ కాకుండా 1200 పడకలు గల శ్రీ పద్మావతి నిలయంను 5 స్టార్ ఫెసిలిటీస్ కల్పించి కోవిడ్ కేంద్రంగా రూపొందించారు. ఇక్కడ

బాధితులందరికీ చేరిన నాటినుండి డిశ్చార్జ్ చేసేవరకు అన్నీ సేవల్ని ఉచితంగా అందచేయబడ్డాయి.

క్యాన్సర్ చికిత్సకు ఆధునిక వైద్యం

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వు ద్వారా స్విమ్స్ ఆసుపత్రిని టి.టి.డిలోకి విలీనం చేశారు. దీనివల్ల రాయలసీమ, నెల్లూరు జిల్లాల పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో పాటు క్యాన్సర్‌కు అత్యాధునిక వైద్య చికిత్సలు, వైద్య సేవలు అందించేందుకు 2023 మే 25వ తేదీ రూ.124 కోట్ల వ్యయంతో శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ఆసుపత్రిలో కీలకమైన బంకర్ బ్లాక్ భవనాల నిర్మాణానికి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి భూమి పూజ చేశారు. ఈ

ఆసుపత్రుల్లో రూ.200 కోట్ల వ్యయంతో అత్యాధునిక యంత్రాలు, సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

ధార్మిక ప్రాజెక్టులన్నీ ఒకే గొడుకు కిందకు

ధర్మ ప్రచారాన్ని మరింత విస్తుత పరచేందుకు ఇప్పటి వరకు విడి విడిగా వున్నట్టి అన్నమాచార్య ప్రాజెక్టు, దాస సాహిత్య ప్రాజెక్టు, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తదితరులన్నింటినీ ఒకే గొడుకు క్రిందకు తీసుకురావడం జరిగింది. అన్ని ధార్మిక కార్యక్రమాలు సంయుక్తంగానే నిర్వహిస్తున్నారు.

10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం

ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో 2రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కోసం లక్షల సంఖ్యలో భక్తులు వచ్చేవారు. ఇక వి.ఐ.పిల తాకిడి కూడా ఎక్కువగా వుండి సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కలిగేది కాదు. భక్తుల మనోభావాలను తెలుసుకొన్న టి.టి.డి ఛైర్మన్ సుబ్బారెడ్డి టి.టి.డి ఆగమ సలహా మండలి సభ్యులు, దేశ వ్యాప్తంగా ఉన్న 26 మంది ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులు తదితర పెద్దలందరితో చర్చించి వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజుల పాటు వుండేలా విప్లవాత్మక నిర్ణయాన్ని తీసుకొని లక్షలాది భక్తుల ఆశీస్సులు అందుకొన్నారు.

మొదటిసారిగా టి.టి.డి ఆస్తులపై శ్వేత ప్రతం

టి.టి.డి ఆస్తుల్ని గుర్చి ఎవరికీ సరైన అవగాహన లేదు. అందరూ గాలి లెక్కలే చెప్తూ వచ్చారు. ఎంతున్నాయో తెలీదు. ఎక్కడున్నాయో తెలీదు. ఈ గందరగోళంకు స్వస్తి పలుకుతూ టి.టి.డీ అధ్యక్షులు సుబ్బారెడ్డిగారు టి.టి.డి ఆస్తుల పై శ్వేతపత్రం ప్రకటించారు. ఈ శ్వేత పత్రంలో శ్రీవారికి భక్తులు కానుగా ఇచ్చిన ఆస్తుల్లో అన్యాక్రాంతమైనవి నిరుపయోగంగా ఉన్నవి, ఉపయోగం లేని భూముల సమస్త సమాచారం పొందుపరిచారు. దేశ వ్యాప్తంగా స్వామివారికి చెందిన 960 ఆస్తులకు సంబంధించిన 8088.89 ఎకరాల భూములపై శ్వేతపత్రం విడుదల చేయడం జరిగింది.

టి.టి.డి ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు

టి.టి.డి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల కోర్కె పాలకమండలి అధ్యక్షులు సుబ్బారెడ్డి నెరవేర్చారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో చర్చించి, ఆయన అంగీకారంతో వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యం గ్రామంలోని సర్వే నెంబరు 42లో 300.22 ఎకరాల భూమిని టి.టి.డి ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి ఉత్తర్వులు ఇచ్చారు. ఇందులో 5,518 మంది ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడం కోసం మొదట టి.టి.డి 60 కోట్ల రూపాయలు జిల్లా కలెక్టర్‌కు అందచేసి భూమిని స్వాధీనం చేసుకొన్నారు.



భక్తిశ్రద్ధలతో ఆడికృత్తిక

శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారి కల్యాణోత్సవం

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సదుం సమీపంలోని గార్గేయ నది ఒడ్డుపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణోత్సవం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా వేద మంత్రాల నడుమ నిర్వహించారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించగా భక్తులు ఆడికత్తిక సందర్భంగా పుష్పకాలను తీసుకువచ్చి కోనేటిలో కావిళ్లను చెల్లించి స్వామి వారి మూల విగ్రహాన్ని దర్శించుకున్నారు. తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి స్వామివారి మూలవిగ్రహాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

సోమల పురవీధులలో భక్తుల పుష్పకావిళ్ళ ఊరేగింపు సందర్భంగా హరోంహర, వెల్ మురుగా నామాలతో మారు మ్రోగాయి. బుధవారం సోమలలో పలుచోట్ల సామూహిక పుష్ప కావిళ్లను ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

బంగారు తిరుత్తని వద్ద వైద్య సిబ్బందిచే వైద్య శిబిరం

మండల కేంద్రమైన సోమల సమీపంలోని బంగారు తిరుత్తని కొండ వద్ద ఆడికత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సోమల, కందూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలను అందజేశారు. వైద్యాధికారి జయసింహ, సిబ్బంది అమర్నాథ్, కుమార్, శేషు కుమార్, రంజిత్, విజయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమలలో..

బంగారుపాళ్యంలో..

రామకుప్పం: మండలంలోని బల్ల పంచాయతీ పాలరేవుగడ్డలో ఆడికత్తిక కావళ్ళు ఘనంగా జరిగాయి. బుధవారం బాలమురుగన్ ఆలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు కావళ్ళు మూసి మొక్కలు చెల్లించుకున్నారు.

నగరి: నగరి పట్టణంలో బుధవారం ఆడికత్తిక వేడుకలు ఘనంగా జరిగాయి. హరోహర నామస్మరణతో పట్టణం మారుమ్రోగింది. సుబ్రమణ్యస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసింది. మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం సుబ్రమణ్యస్వామి ఆలయంలో భక్తులు కావళ్లతో క్యూకట్టారు. మున్సిపల్ పరిధి గుడికండ్రిగలోని బోడిగుట్టపై ఉన్న సుబ్రమణ్యస్వామిని మంత్రి ఆర్కేరోజా సోదరులు కుమారస్వామి రెడ్డి దర్శించుకున్నారు. ఎంపీపీ భార్గవి, వైస్ఎంపీపీ కన్నియప్ప, మండల నాయకులు కావళ్లతో వెళ్లి స్వామిని దర్శించుకున్నారు.

గంగవరం: ఆడికత్రిక సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో కావళ్ళు ఎత్తుకొని సమీపంలోని సుబ్రమణ్య స్వామి దేవాలయాలకు బయలుదేరారు.

సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని టీఎస్ అగ్రహారంలో కొలువైన శ్రీసుబ్రమణ్యస్వామి దేవస్థానంలో ఆడికత్తిక సందర్భంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే వెంకటే గౌడ పాల్గొన్నారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్కమిటీ చైర్మన్ ప్రహల్లాద పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని ఎట్టేరి కొండపై వెలసిన సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆడికత్తిక సందర్భంగా బుధవారం ఉదయం స్వామి వారిని వివిధ రకాలైన పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు కావడి చెల్లింపులు చెల్లిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు 100 గొల్లపల్లె జైన్ ఇరిగేషన్ ఫ్యాక్టరీ మేనేజర్ షమీర్ శర్మ, చిత్తూరు పట్టణానికి చెందిన ఓఎం రామదాసు, ఆయన సతీమణులు ఓఎం సుగుణ, ఓఎం గిరిజ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చెంగల్రెడ్డి జ్ఞాపకార్థం చంగల్ రెడ్డి మనవడు తేజరెడ్డి రాత్రి ద్రౌపది వస్త్రాపహరణం గొప్ప నాటకం ప్రదర్శించారు.

బంగారుపాళ్యం: ఆడికృతిక పురస్కరించుకొని మండలంలోని బొమ్మయ్యపల్లి గ్రామం వజ్రాల పుర బోయకొండ గంగమ్మ ఆలయంలో బుధవారం ఆడి కతిక పురస్కరించుకుని శ్రీవల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేకపూజలు చేసి వివిధ పుష్పాలతో అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ వంశపార ధర్మకర్త రాధమ్మ కష్ణప్ప, కమిటీ సభ్యులు పురుషోత్తం, శివలింగయ్య, తులసి, శంకర్, రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

సారె తెస్తున్న డిప్యూటి సిఎం కుమార్తె

కార్వేటినగరం: మండల కేంద్రంలోని స్కంధపుష్కరిణీ సమీపంలోని కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రమణ్య స్వామి వార్షిక ఆడికత్తిక బ్రహ్మోత్సవాలను పురష్కరించుకుని బుధవారం భక్తి శ్రద్ధలతో కావళ్లతో వచ్చిన భక్తులు చేసిన హరోంహర నామస్మరణాలతో వీధులు హోరెత్తాయి. ఈ క్రమంలో భాగంగా ముత్తు మునస్వామిరెడ్డి, దేవారెడ్డి ఆధ్వర్యంలో 5వేల మందికి పైగా భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా మునిప్రసాద్ 30 వేల లడ్లను భక్తులకు వితరణ చేశారు. తుది గోపాలరాజు జ్ఞాపకార్థం వెంకటరాజు బాబురెడ్డి, వల్లీ సురేష్ గోపి, ప్రియ, కార్తీక్డి, రోజు దంపతులు అన్నప్రసాదాలను పంచిపెట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి తీర్థప్రసాదాలను అందించారు. స్వామివారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె మహిళా నాయకురాలు కపాలక్ష్మి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నగరి సీఐ వాసంతి, ఎస్ఐలు దస్తగిరి, షేక్షావళీ, పలువురు సిబ్బంది పర్యవేక్షించారు.

కార్వేటినగరంలో..

శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి: ఆడికృత్తికను పురస్కరించుకుని విజ్ఞాన గిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యంస్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు సేవలందించారు. ఉదయం 4.30 నుండి రాత్రి వరకు తరలివచ్చిన భక్తులకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బాబు అగ్రహారం, సరస్వతి బాయ్, భాస్కర్ పేట పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు 150 మంది సేవలందిం చారు. ఈ కార్యక్రమాన్ని స్కౌట్స్ రాష్ట్ర మండలి మాజీ సభ్యులు టి. రమేష్ బాబు పర్యవేక్షించగా గైడ్ కెప్టెన్లు నిర్మల, సావిత్రి, సులోచన, స్కౌట్స్ మాస్టర్లు ఎస్ కె. అజారుద్దీన్, సుబ్రమణ్యం, ధనుష్, వెంకటేష్, రోవర్లు మహేంద్ర, విద్యా సాగర్, మాణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నగరిలో...

బుచ్చినాయుడు కండ్రిగ

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో బుధవారం ఆడికృత్తిక పర్వదినాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హరో హర నామస్వరణతో శ్రీకాళహస్తిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ముక్కు తీర్చుకోవటానికి భక్తులు భక్తిశ్రద్ధలతో కావిడి ఉత్సవాలతో వెళ్లారు. ఇళ్ల వద్దనే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఆడికత్తిక పర్వదిన శోభ సంతరించుకుంది.

తిరుపతి మాస్టర్ ప్లాన్ రోడ్లపై...

అభినయ్ ముద్ర

ట్రాఫిక్ సమస్య నివారణకు 18 రోడ్లు

శరవేగంగా శ్రీనివాస సేతు పనులు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నిత్యం ట్రాఫిక్ కబంధహస్తాల్లో చిక్కుకుని అల్లాడిపోయే తిరుపతి నగర పుర ప్రజలకు ఇన్నాళ్లకు విముక్తి కల్పించిందంటే భూమన అభినయ్ ముద్ర వేసుకున్న మాస్టర్‌ప్లాన్ రహదారుల వల్లే... వైఎస్‌ఆర్‌సిపి యువ నేత, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తిరుపతి అభివృద్ధి కనీ వినీ ఎరగని రీతిలో చేపడుతున్నారు. తిరుపతి నగరం విస్తరిస్తూ ఉండడం, యాత్రికుల సంఖ్య పెరుగుతుండడంతో ట్రాఫిక్ సమస్య నివారణకు 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు వేయడానికి పూనుకున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో 18 మాస్టర్ ప్లాన్ రహదారులు వేయాలని కౌన్సిల్లో తీర్మానం చేశారు. ఇందులో 12 మాస్టర్ ప్లాన్ రోడ్లను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయి. 12 మాస్టర్ ప్లాన్ రోడ్లు లో ఇందులో 40 ,60, 80, 100 అడుగుల రోడ్లు వేయడం జరిగింది. ఈ రోడ్లు అందుబాటులో రావడం వల్ల బెంగుళూరు- చెన్నై - హైదరాబాద్ ఇటు కడప -నెల్లూరు -చిత్తూరు జిల్లాల నుంచి వాహనాలు తిరుపతి నగరంలో సులువుగా వస్తున్నాయి. వీటితోపాటు ఎస్వీయూలో రెండు మాస్టర్ ప్లాన్లు రోడ్లు వేయడానికి కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ అందరినీ ఒప్పించి మెప్పించారు. వీటితోపాటు 14 ఇంటర్ లింకు రోడ్లు వేయాలని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు .అందుకు కౌన్సిల్ అభివృద్ధికి అనుకూలంగా తీర్మానం చేశారు. ఈ రోడ్లు పూర్తయితే తిరుపతిలో ఎక్కువ శాతం ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని భావిస్తున్నారు. భావితరాల ప్రజలు ట్రాఫిక్ సమస్యను ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలుగా ఈ పనులను యుద్ధ ప్రాతిపదిపదంగా చేస్తున్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రోడ్లకు శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలు చేసిన వారి పేర్లను పెట్టడం విశేషం. మాస్టర్ ప్లాన్ రోడ్లు వేయడంతో పాటు రోడ్డుకి ఇరువైపులా సెంట్రల్ లైటింగ్ తో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు అందుబాటులో రావడంతో ప్రజలు సంతోషిస్తున్నారు. తిరుపతి అభివద్ధికి మరిన్ని మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేయాలని యువ నేత భూమన అభినయ్ రెడ్డి ప్రకటించారు.

ఎస్వీయూ వద్ద రెండు మాస్టర్ ప్లాన్ రోడ్లు..ఎస్వీయూ వద్ద రెండు మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి ఆమోదించారు .ఎస్వీ యూనివర్సిటీ నుండి ఎన్.సి.సి. నగర్ మీదుగా జూ పార్క్ ను కలుపుతూ ఒక రోడ్డును, అదేవిధంగా ఎస్వీ యూనివర్సిటీ గ్యాస్ గొడౌన్ పక్కగా, ఆర్ట్స్ కళాశాలను ఆనుకొని వెలుతూ జూ పార్క్ ను కలిపేలా మరొక రోడ్డును తీసుకురావలని కౌన్సిల్ ఆమోదించడం జరిగింది.

శర వేగంగా శ్రీనివాస సేతు పనులు

శ్రీనివాస సేతు 648 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీలో నిర్మాణం చేస్తున్నారు. ఇందులో టిటిడి 63 శాతం, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 300 కోట్లు మిగిలినవి పి పి పి పద్ధతిలో ఖర్చు చేస్తున్నారు. శ్రీనివాస శ్వేత ఇప్పటివరకు 90 శాతం వరకు పనులు పూర్తి చేశారు. మిగిలిన 10 శాతం పనులు తిరుపతి రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద పనులు జరుగుతున్నాయి. సెప్టెంబర్ నెలలో శ్రీనివాస సేతు పనులు పూర్తి చేసేందుకు డిప్యూటీ మేయర్ భూమన అభి య్ రెడ్డి ప్రతిరోజు పనులు పరిశీలించడమే కాకుండా పనులు త్వరగా ఏ విధంగా ఆఫ్ కాన్ కంపెనీతో సంప్రదింపులు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉన్నారు. వచ్చేనెల గరుడ సేవ రోజున సీఎం చేతుల మీదుగా శ్రీనివాస సేతు ప్రారంభించాలని భావిస్తున్నారు.

నాలుగు అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుకు ప్రతిపాదన

నగరంలో ట్రాఫిక్ సమస్య నివారణ కోసం నాలుగు అండర్ బ్రిడ్జిలు నిర్మాణానికి డిప్యూటీ కౌన్సిల్లో ప్రతిపాదన సిద్ధం చేశారు. అందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇందులో హీరో హోండా షోరూం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయనున్నారు. దీంతోపాటు కాటన్ మిల్లు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని నిర్ణయించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర థియేటర్ వెళ్లే మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని తీర్మానం చేశారు. తర్వాత పద్మావతి ఫ్లోర్ మిల్ రైల్వే బ్రిడ్జి కూడా పరిశీలనలో ఉంది.

ప్రారంభానికి సిద్ధంగా స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు

తిరుపతి స్మార్ట్ సిటీ పథకంలో జరుగుతున్న ప్రాజెక్టులు ప్రారంభానికి సిద్ధంగా ఉండే విధంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఇందులో తుడా వద్ద ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు 95 శాతం పూర్తయింది. తుడా కార్యాలయం పక్కనే ఆడిటోరియం 98 శాతం పనులు పూర్తి అయింది. వినాయక సాగర్ వ ద్ద పనులు 90శాతం పూర్తయింది. మిగిలిన 10 శాతం పనులు వినాయక చవితి ముందే ప్రారంభించి అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. దీంతో పాటు ప్రకాశం పార్క్ వద్ద స్మార్ట్ సిటీ పథకంలో ఆధునికరణ చేశారు. నగరంలో ఆరు చోట్ల ఫ్రీ లెఫ్ట్ పనులు చేపట్టారు. అందంగా తీర్చిదిద్దడంలో యువనేత భూమన అధినాయ రెడ్డి కషి ఎంతో ఉంది

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు కోసం ప్రయత్నం

తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2023-24 సంవత్సరంలోనూ మెరుగైన ర్యాంక్ సాధించడానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పలు పనులను చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ప్రభుత్వ గోడలు వినియోగించుకొని అందమైన బొమ్మలను తీర్చిదిద్దుతున్నారు. తడి పొడి చెత్త సేకరణ, బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదు. తిరుపతి యాత్ర స్థలం సంబంధించిన చిత్రాలను గోడలపై పెయింటింగ్‌తో వేయడం జరిగింది. ఈ నెలలోపు కేంద్ర బందం తిరుపతికి రానుంది. దీంతో తిరుపతిని అందంగా తీర్చిదిద్దేందుకు మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్‌తో పాటు యువనేత భూమన అభినయ్ రెడ్డి కషి చేస్తున్నారు.

శెట్టిపల్లి భూములకు మహర్దశ

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లో శెట్టిపల్లి పంచాయతీ విలీనం కావడానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. శెట్టిపల్లి రైతులు స్థలాలు కలిగిన పేదలతో చర్చించి వారి భూములు ప్రభుత్వం తీసుకోకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో సంప్రదించడం జరిగింది. శెట్టిపల్లి పంచాయతీ విలీనం కావడం వల్ల అక్కడ అభివద్ధి పనులు చేసేందుకు చర్యలు చేపట్టారు. రెండు కోట్ల రూపాయలతో రహదారులు నిర్మించాలని కౌన్సిల్ సమావేశంలో తీర్మానించి నిధులు మంజూరు చేశారు. రోడ్లు కాలువలతో పాటు మరిన్ని అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. త్వరలో శెట్టిపల్లి అభివద్ధి చేయడానికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి చర్యలు చేపట్టారు.

వీధి విక్రయదారులకు 'పిఎం స్వనిధి'

ప్రజాశక్తి -తిరుపతి టౌన్:

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీధి విక్రయదారులు ప్రధాన మంత్రి స్వఆత్మ నిర్భార్ నిధిని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి వీధి విక్రయదారులను ఉద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఎఎస్ సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వీధి విక్రయదారులకు ప్రధాన మంత్రి స్వ నిధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఎఎస్ మాట్లాడుతూ తిరుపతి నగరంలోని వీధి విక్రయదారులు పి.ఎం స్వ నిధిలో రుణాలు పొంది, జీవితంలో అభివృద్ధి సాధించుకోవాలని, రుణాలను పొందిన తరువాత ఆ రుణాన్ని కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోకుండా, చిరు వ్యాపారాల అభివృద్ధికి ఉపయోగించుకొని, సకాలంలో తీసుకున్న రుణాలను బ్యాంకులకు చెల్లించాలన్నారు. మొదటిసారి పది వేల రూపాయలను రుణంగా పొంది, సక్రమంగా చెల్లించిన వారికి రెండవసారి ఇరవై వేల రూపాయలను రుణముగా అందించడం జరుగుతుందని, మూడవసారి యాభై వేల రూపాయలను అందించడం జరుగుతుందని, వీధి విక్రయదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఎఎస్ తెలిపారు. పథక సంచాలకులు రాధమ్మ మాట్లాడుతూ చిరు వ్యాపారులకు సహాయకారిగా ఉపయోగపడుతున్న పి.ఎం స్వ నిధిని సద్వినియోగం చేసుకొని, వ్యాపారాభివద్ధిని పెంచుకోవాలన్నారు. రుణాలు తీసుకొని సక్రమంగా చెల్లించిన వీధి విక్రయదారులకు ప్రసంసా పత్రాలని కమిషనర్ హరిత ఐఎఎస్ అందించడం జరిగింది. రుణాలు మంజూరు చేసిన బ్యాంకర్లను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శుభాష్, సిటీ మిషన్ మేనేజర్ కష్ణవేణి, ఇండియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనెరా బ్యాంక్, డిసిసి బ్యాంక్ మేనేజర్లు, సిఓలు, వీధి విక్రయదారులు పాల్గొన్నారు

తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి టిటిడి సారె

ప్రజాశక్తి - తిరుమల: తిరుత్తణి శ్రీ వళ్ళీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి తరపున పట్టు వస్త్రాలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి బుధవారం సమర్పించారు. టీటీడీ ఆధికారులకు తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయ ఛైర్మన్ శ్రీధరన్, ఈవో విజయా, ఇతర ఆధికారులు ఘనస్వాగతం పలికి పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు. భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రాలలో తిరుత్తణి అత్యంత ప్రముఖమైనది. ఈ పుణ్యక్షేత్రంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి తన ఇరువురు దేవేరులలో ఒకరైన శ్రీ వళ్ళీని పరిణయం ఆడినట్లు పురాణ ప్రశస్త్యం. టిటిడి 2006 నుండి ఆడికత్తికను పురస్కరించుకుని శ్రీ సుబ్రమణ్యస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆచారంగా వస్తుంది.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పారుపత్తేదార్ తులసి ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి టిటిడి సారె తీసుకొచ్చిన ఎవి ధర్మారెడ్డి



సముద్రతీరాన 18 బీచ్ టూరిజం క్లస్టర్లకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు కోస్టల్ జోన్ మాస్టర్ ప్లాన్–2019 మేరకు జిల్లాలో సముద్రతీరాన పర్యాటకులకు 18 బీచ్ టూరిజం క్లస్టర్లకు ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి కె బాలాజీ సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో కోస్టల్ జోన్ మాస్టర్ ప్లాన్ –2019 పై జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం నిర్వహించగా శాసన సభ్యులు సంజీవయ్య, వరప్రసాద్, డిఆర్ఓ కోదండరామి రెడ్డి , ఆర్డిఓ చంద్రముని జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ కోస్టల్ జోన్ మాస్టర్ ప్లాన్ –2019 మేరకు జిల్లాలో సముద్రతీరాన పర్యాటకులకు 18 బీచ్ టూరిజం క్లస్టర్ కు ప్రతిపాదనలు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, పొల్యూషన్ అనుమతులు, ఇతర శాఖల అనుమతులు, సౌకర్యాలు పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గతంలో నిర్ణయించిన బి వి పురం, నేలపట్టు గెస్ట్ హౌస్‌లు త్వరలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డి టూరిజం రమణ ప్రసాద్, ఆర్కియాలజీ ఎడి శివప్రసాద్, ఫారెస్ట్ అధికారులు, ఫిషరీస్ ఎడి శ్రీనివాస నాయక్, ఎపిటీ ఉమా పతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అదాని, అంబానీలకు ఊడిగం చేసే...

మోడీని గద్దె దింపుదాం..!

'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో నిరసనలు

తిరుపతిలో..

చిత్తూరులో..

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ / చిత్తూరు అర్బన్, యంత్రాంగం

'అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం' అంటూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో 'క్విట్ మోడీ' అంటూ నినదించారు. తిరుపతి, చిత్తూరు, గూడూరు, సూళ్లూరుపేట, పుత్తూరుల్లో నిరసనలు జరిగాయి.

తిరుపతి హెడ్ పోస్టాఫీసు ఎదుట జరిగిన నిరసనను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ 'మోడీ హటావో... దేశ్ బచావో' అనే నినాదంతో నిరసనలు చేపట్టామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ధ్వంసం చేస్తూ దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచి పెడుతున్నారని, మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను విభజించి పాలిస్తున్నారన్నారు. బ్రిటీష్ హయాంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికుల గొంతు కోసిందన్నారు. 2023లో బడ్జెట్‌లో రైతులకు, వ్యవసాయ కూలీలకు, కార్మికవర్గానికి కోత విధించి, బడా కార్పొరేట్లకు వేలాది కోట్ల రూపాయలను మాఫీ చేసిందన్నారు. మోసాగ్గా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలించిన బిజెపి నమ్మకద్రోహానికి నిదర్శనం కడప ఉక్కు పరిశ్రమపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ప్రకటన అన్నారు. ఆ తరువాత బిజెపి నేతలు పురిటిలోనే గొంతు నులిమేశారన్నారు. ఆంధ్రుల అభివృద్ధిని, ఆత్మగౌరవాన్ని పాతాళానికి తొక్కేస్తున్న, పార్లమెంట్ చట్టాలను పాతరేసి ఊరేగుతున్నా బిజెపి నేతలను ప్రశ్నించాల్సిన వైసిపి, టిడిపిలు నిస్సిగ్గుగా వారికి కొమ్ముగాస్తూ ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని మంట గలుపుతున్నారన్నారు. కడప ఉక్కు ఉమైనాపోయినా కేసులు తమ గడప దాటి రాకుండా ఉంటే చాలని అనుకుంటున్నారన్నారు. నరేంద్రమోడీ ముదనష్టపు పాలనకు నిదర్శనం మణిపూర్ ఘటనలని మండిపడ్డారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.మేమలత, రైతుసంఘాల సమాఖ్య జిల్లా నేత మాగంటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోకుంటే నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఏ విధంగా అయితే రైతులు పోరాడారో అదే రీతిలో దేశంలో ఉన్నటువంటి యావత్ ప్రజానీకం మోడీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ ,నగర అధ్యక్షులు పి మునిరాజా, హాకర్స్ యూనియన్ నగర కార్యదర్శి పి బుజ్జి ,ఆర్టీసీ నాయకులు సి భాస్కర్ ,ఆటో యూనియన్ కార్యదర్శి తంజావూరు మురళి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి చిన్న, ప్రజానాట్యమండలి కన్వీనర్ రాజు , హమాలి యూనియన్ కార్యదర్శి రమేష్, కొర్లగుంట మురళి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో..

సూళ్లూరుపేటలో.. బస్టాండ్ వద్ద దాదా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మహాప్రదర్శన నిర్వహించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం... భారతదేశాన్ని కాపాడుకుందాం అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో బి.పద్మనాభయ్య, డి. రమణయ్య ,కె.లక్ష్మయ్య, సుంకర అల్లెయ్య పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో.. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల నుంచి దేశాన్ని కాపాడుకుంటే, మోడీ ప్రభుత్వం సంపదనంతా కార్పొరేట్లకు దోచి పెడుతోందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఆర్ సుబ్రహ్మణ్యం, పి పిళ్ళాయి ,సుధాకర్, రమేష్, మహేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్ : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సంఘాల పిలుపు మేరకు చిత్తూరు హైవేరోడ్డులో సిఐటియు, ఎఐటియుసి సంయుక్తంగా నిరసన తెలిపాయి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, ఎఐటియుసి నాయకులు రమాదేవి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నుల భారాలు మోపుతూ, కార్మికులను బానిసలుగా మారుస్తూ 44 లేబర్ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చి భూములను కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నించారన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ దోపిడీదారులకు అప్పగించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు ఎస్.నాగరాజన్, వాడా గంగరాజు మాట్లాడుతూ నిరుద్యోగాన్ని, అధిక ధరలను, ఆహార సంక్షోభాన్ని మోడీ ప్రభుత్వం పరిష్కరించకపోగా బలవంతంగా ఐక్యతకు దెబ్బతీసే సిఎఎ, ఎన్ఆర్‌సి, యుసిసి చట్టాలను రుద్దుతోందన్నారు. మోడీ ఏం మాట్లాడాలో, ఏం చేయాలో ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ అజెండానే మోడీ కర్తవ్యమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి.చైతన్య,నాయకులు ప్రసాద్, నాగరాజు, సావిత్రమ్మ, ఏఐటీయూసీ నాయకులు రమాదేవి,చంద్ర,మణి,రఘు తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు విఆర్‌జ్యోతి, ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. విజయ్‌కుమార్, ఇర్షాద్, శకుంతల, తిప్పక్క పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: దేశంలో మతాల, కులాల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాద ఆర్ఎస్ఎస్‌ను పెంచి పోషించిన బిజెపిని గద్దె దింపే వరకు పోరాటం సాగించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు పిలుపు మేరకు క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీని గద్దె దించే దేశాన్ని కాపాడుకోవాలనే కార్యక్రమం బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు, జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శి ఓబుల్ రాజు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నూరి ఈశ్వర్, నాయకులు కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నాయకులు కుమార్ స్వామిరెడ్డి, పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం, ఐద్వా పట్టణ కార్యదర్శి జయంతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి, లక్ష్మయ్య, రాజా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరులో... పోస్టాఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య , ప్రధాన కార్యదర్శి సురేష్ , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య , శేఖరా చారి , మధు , గుర్రం రమణయ్య , ముత్యాలయ్య, బి.చంద్రయ్య , కె.వి.పి.ఎస్ నాయకులు అడపాల ప్రసాద్ ,ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పామంజి మణి పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

చంద్రుని చుట్టూ 'చంద్రయాన్-3'

14 కల్లా మూడవ రౌండ్ పూర్తి



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి జులై 14 వ తేదీ ఇస్రో చంద్రయాన్–3 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ చంద్రయాన్ – 3 మిషన్ ఇప్పుడు చంద్రుని చెంతకు చేరుకొని జాబిలి చుట్టూ లూనార్ కక్ష్యలో తిరుగుతూ ఉంది. చంద్రునికి 174 కిలోమీటర్ల సమీప కక్ష్య నుండి 1437 కిలోమీటర్ల దూరపు కక్ష్యలో తిరిగి రెండవ రౌండ్‌ను పూర్తి చేసింది. ఇలా మరో నాలుగు సార్లు తిరిగిన తరువాత చంద్రుని పైకి ల్యాండ్ అవుతుంది. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు చంద్రయాన్–3 మిషన్ చంద్రుని చుట్టూ తిరిగే రెండవ రౌండ్‌ను విజయ వంతముగా పూర్తి చేసింది. ఇక చంద్రుని కక్ష్యలో మూడవ రౌండ్ ను ప్రారంభించి, ఈ నెల 14 తేదీ ఉదయం 11:30 నుండి 12:30 గంటల మధ్యన మూడవ రౌండ్ ను పూర్తి చేస్తుంది.

యువతకు ట్రైనింగ్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత వారి లక్ష్యాలు చేరుకోవడం ఎలా అనే అంశంపై రెండు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ బుధవారం ప్రారంభించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, బాలాజీ నర్సింగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత డాక్టర్ వై ప్రవీణ్, డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి, ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అతిథులుగా హాజరై యువతకు ఈ శిక్షణ ఎంత అవసరమో వివరించారు. సినీ నటుడు ప్రదీప్ స్వీయ శక్తి సంపన్నతల గురించి అవగాహన కల్పించారు. ఇంపాక్ట్ ఫౌండరు గంపా నాగేశ్వర్ రావు విద్యార్థులకు విజయ మార్గాలను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంపాక్ట్ డైరెక్టర్స్ డాక్టర్ శ్రీధర్ విట్టలం, నడ్డి నారాయణ, ముని లక్ష్మి పాల్గొన్నారు.

'షార్ రోడ్'లో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: షార్ పరిధిలో ఉన్న రోడ్లలో ఆక్రమణలు తొలగించే కార్యక్రమాన్ని షార్ అధికారులు బుధవారం ప్రారంభించారు. పులికాట్ నగర్ నుండి షార్ బస్టాండ్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు అలాగే వై జంక్షన్ నుండి హెలీ క్రాస్ సర్కిల్ వరకు రోడ్‌కు ఇరువైపులా ఉన్న ఆక్రమిత స్థలాలను ఖాళీ చేయిస్తున్నారు. గురువారం షార్ అధికారులు, మునిసిపల్ అధికారులు పోలీస్, షార్ సీఐఎస్ఎఫ్ పోలీస్ బందాల సహాయంతో ఆక్రమణ దారులకు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని హెచ్చరిస్తారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఆక్రమణదారులకు సమయం ఇచ్చారు. ఎవరైనా తొలగించక పోతే అధికారులే తొలగించడం జరుగుతుందని ఆక్రమణదారులకు తెలియజేసారు. స్వచ్ఛందంగా తొలగించి అధికారులకు సహకరించాలని డిపిఓ శాంతి తెలియజేసారు.

వెంకటగిరిలో ఏసీబీ దాడులు



ప్రజాశక్తి-వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. వెంకటగిరి పురపాలక శాఖలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అధికారి కోటేశ్వరరావు, సచివాలయి అడ్మిన్ ఎంవి ప్రసాద్ ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించారు. 6, 7 వార్డు మూడో సచివాలయం అడ్మిన్ ఎంవి ప్రసాద్ 20 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని ఏసీబీ ఎఎస్‌పి దేవప్రసాద్ వెల్లడించారు. ఆర్ఐ కోటేశ్వరరావు, సచివాలయ అడ్మిన్ ప్రసాద్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆస్తిపన్ను పేరు మార్పు కోసం ఫిర్యాదుదారుడు కొత్త నాగరాజు నుంచి 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఇద్దరినీ కోర్టులో హాజరుపరచనున్నారు. స్థానికుడు నాగరాజు ఫిర్యాదుతో వెంకటగిరిలో తనిఖీలు చేపట్టినట్లు దేవప్రసాద్ తెలిపారు.

460 జంటలకు కల్యాణమస్తు, షాదీతోఫా : ఉప ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: వైఎస్సార్ కళ్యాణమస్తు ,, వైఎస్సార్ షాదీ తోఫా కింద ఏప్రిల్ – జూన్ – 2023 త్రైమాసికంలో జిల్లాలో వివాహం చేసుకున్న అర్హులైన 460 జంటలకు రూ. 3.81 కోట్లు లబ్ది చేకూరందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు ,వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జమచేసే కార్యక్రమం నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , సూళ్ళూరుపేట శాసన సభ్యులు సంజీవయ్య , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి.కె.బాలాజీ , అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సమావేశ అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కింద ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అందుకే ఈ పథకానికి వయస్సు తో పాటు కనీసం 10వ తరగతి చదవాలనే నిబందన పెట్టారని, ఆడపిల్లలను మంచిగా చదివించాలని సూచించారు..జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాటాడుతూ ఆడపిల్లల కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, వారిని ప్రోత్సహించి బాగా చదివించాలన్నారు. జిల్లాలో ఇంటర్ క్యాస్ట్ చేసుకున్న దివ్యాంగులకు 4 జంటలకు రూ.6 లక్షలు, బి.సి.–ఎ 10 జంటలకు రూ.7.50 లక్షలు, బి.సి.–బి 5 జంటలకు రూ. 3.75 లక్షలు, బి.సి.–డి 4 జంటలకు రూ. 3 లక్షలు, ఎస్.సి 13 జంటలకు 15.60లక్షలు, ఎస్.టి. 4 జంటలకు రూ. 3 లక్షలు, మైనారిటీలు 18 జంటలకు 18 లక్షలు సాదారణ పెళ్లిల్లు అయిన బి.సి.–ఎ 63 జంటలకు రూ.31.50 లక్షలు, బి.సి.–బి 42 జంటలకు రూ. 21 లక్షలు, బి.సి.–డి 54 జంటలకు రూ. 27 లక్షలు, ఎస్.సి 222 జంటలుకు 2.22 కోట్లు , ఎస్.టి. 21 జంటలకు రూ. 21 లక్షలు ఇలా జిల్లాలో మొత్తం 460 జంటల తల్లుల ఖాతాలకు రూ.3,81,15,000 జమ చేశామన్నారు. అనంతరం లబ్దిదారులకు చెక్కును అందించి జంటలను దీవించారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరు పేట అర్డిఓ చంద్ర ముని , ఎస్ సి సంక్షేమ అధికారి చెన్నయ్య, పిడి లు డి ఆర్ డి ఎ జ్యోతి, మెప్మా రాదమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు

ఓటర్ల జాబితా సవరణ సర్వే 70 శాతం పూర్తి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ– 2024 తయారు చేసేవిధంగా బిఎల్‌ఓల కు పలుమార్లు శిక్షణ ఇచ్చామని, జిల్లాలో ఇప్పటి వరకు 70 శాతం గహాల సర్వే పూర్తి చేసామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డికె బాలాజీ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిదుల 3 వ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిదులు ఈ ఆర్వో లతో , ఏఈఆర్వోలతో, ఎలక్షన్ డిటీ లతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి ఆర్ ఓ కోదండరామిరెడ్డి తో కలసి సర్వే పై వివరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల సమావేశంలో మీరు కోరే అంశాలు రికార్డు చేసి పరిశీలించి వివరించడం జరుగుతున్నదని అన్నారు. బి.ఎల్.ఎ. లు, బి ఎల్ ఓ లతో సమన్వయంతో ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహణ జరిగేలా సహకరించాలని, నేటి వరకు 70 శాతం గహాల సర్వే పూర్తిచేసామని ఈ నెల 21 లోపు మిగిలినవి పూర్తి చేస్తామన్నారు. గత సమావేశాల్లో మీరు సూచించిన వాటికి సమాధానాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కమిషన్ బి ఎల్ ఓ యాప్ ద్వారా , క్షేత్రస్థాయిలో 49,016 వివిధ రకాల ఫారం లు సేకరించామని తెలిపారు. పార్టీల ప్రతినిధులు చంద్రగిరి నియోజక వర్గంలో సర్వే బి ఎల్ ఓ లు యాత్ర పనుల్లో నిమగ్నమై ఆలస్యంగా నిర్వహిస్తున్నారని , డూప్లికేట్ ఓట్ల తొలగింపు చేయాలని సూచించగా జేసి వివరిస్తూ ఎన్నిపనులున్నా ఎన్నికల విధులు పూర్తి చేయాల్సి ఉంటుందని మరోసారి బి ఎల్ ఓ లను హెచ్చరించి సర్వే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షలో పార్టీల ప్రతినిధులు వై ఎస్ ఆర్ సి పి చంద్రశేఖర్ , తెలుగుదేశం సుధా రెడ్డి , ఐ ఎన్ సి చింతామోహన్ , ఈఆర్వోలు గూడూరు –కిరణ్ కుమార్, వెంకటగిరి –కోదండరామిరెడ్డి, శ్రీకాళహస్తి– రామారావు, ఏ ఈ ఆర్ వో లు వెంకటరమణ, శిరీషా , ఎన్నికల తహసిల్దార్ సురేష్ , డిప్యూటీ తాసిల్దారులు కిరణ్మయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పొరబాట్లకు తావులేదు : కమిషనర్

ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సిద్ధం చేస్తున్నామని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నియోజక ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో తన ఛాంబర్ నందు బుధవారం కమిషనర్ సమావేశం అయ్యారు. 18 యేళ్ల నిండి ఓటు నమోదు చేసుకోని వారి వద్ద ఫార్మ్ 6 తీసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారికి ఏమైనా అనుమానాలు ఉన్నా బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లెవెల్ ఆఫీసర్ల తో కలసి నివత్తి చేసుకోవాలన్నారు. వారి సరైన సమాధానం దొరకని పక్షంలో నేరుగా పై అధికారులను కలసి నివత్తి చేసుకోవాలన్నారు. అలాగే ఎలక్షన్ డోర్ నంబర్లు ప్రతి ఇంటి వద్ద వేయించాలని ఎన్నికల సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డి.టి.జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు గత 4 నెలల నుండి జీతాలు ఇవ్వలేదని ప్రాంతీయ వ్యవసాయ కళాశాల ఏ.డి. ఆర్ వెంకటరమణకు, కళాశాల ప్రిన్సిపాల్‌కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడిఆర్, కళాశాల ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందించి వారి జీతాలను త్వరలో ఇప్పిస్తామని సి.ఎఫ్.ఎం.ఎస్ నుంచి ఫండ్ రావడంలో ఆలస్యం అయిన కారణంగా వారి జీతాలు ఆలస్యమైనాయని చెప్పారు. త్వరలో సి.ఎఫ్.ఎం.ఎస్ నుంచి ఫండ్ రాగానే వారికి జీతాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కార్మికులకు సంబంధించి ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సమస్యలనూ వారి దృష్టికి తీసుకెళ్లారు. వినత పత్రం ఇచ్చిన వారిలో ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్. జయచంద్ర, ఆప్కాస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు, వ్యవసాయ కళాశాల కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి రాకేష్, చంద్రమ్మ పాల్గొన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి రూ.5 లక్షలు చేయూత

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుచానూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మే 20 వ తేదీ మరణించిన హెూంగార్డు ఏ.పద్మష్ బాబు సతీమణి యామినికి హెూంగార్డ్స్ ఒక్కరోజు వేతనాన్ని (కాంట్రిబ్యూషన్) అమౌంట్ రూ. 5 లక్షల చెక్కును తిరుపతి జిల్లా యస్.పి పి.పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అందజేసారు. తిరుపతి జిల్లా నందు విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన హెూంగార్డ్ ఏ.పద్మష్ బాబు వారికి సహచర హెూంగార్డ్స్ ల ఒక్కరోజు వేతనాన్ని ఆర్థిక సహాయంగా అందించి, తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకోవాలనే సదుద్దేశంతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులందరూ ఒక్క రోజు వేతనాన్ని ఇచ్చారు. మంచి మనసుతో మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన హెూంగార్డ్స్ అందరికీ కతజ్ఞతలు తెలుపుతూ హెూంగార్డ్స్ సంక్షేమం కొరకు తన నుండి ఎలాంటి సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తన పరిధి మేరకు తప్పకుండా అందిస్తానని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ యస్.పి అడ్మిన్ వెంకట్రావు, హెూంగార్డ్ డి.యస్.పి డి.లక్ష్మణ్ కుమార్, హెూంగార్డ్స్ ఆర్.ఐ శ్రీనివాసులు, క్లర్క్ జోయల్, హెూంగార్డ్స్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

27న శ్రీకాళహస్తిలో ఆటో కార్మికుల యూనియన్ ప్రథమ మహాసభ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: తిరుపతి జిల్లా పరిధిలోని యశోదనగర్ ఎం.బి భవన్ లో బుధవారం తిరుపతి జిల్లా ఆటో కార్మికుల యూనియన్ ప్రథమ మహాసభ కరపత్రాలను సి.ఐ.టి.యు కార్యాలయంలో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద రంగాలలో ఆటో రంగం ఒకటని, ఈ రంగంలో ఉన్నతమైన చదువులు చదువుకొని డిగ్రీలు, పీజీలు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేనందున గత్యంతరం లేక ఫైనాన్సులలో ఆటోలు తీసుకొని, రోజువారి బాడుగకు ఆటోలు తీసుకొని నడిపేవారు, తమ స్వయం ఉపాధితో పాటు సమాజసేవకు సేవ చేస్తున్న వారూ ఉన్నారని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ ధరలు పెంచడం, టాక్స్ పెనాల్టీలు, విపరీతంగా ఆటోలపై వేయడం వల్ల రోజువారి సంపాదన ఖర్చులకే పోతుందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన మోటార్ వెహికల్ యాక్ట్ ఫలితంగా ఆటోలపై అన్ని రకాల చలానాలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నంబర్ 21ను వ్యతిరేకిస్తున్నామన్నారు. 27న శ్రీకాళహస్తి సిఐటియు కార్యాలయంలో జరిగే ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు తంజావూరు మురళి, గూడూరు ఆటో కార్మిక సంఘం కార్యదర్శి బివి రమణయ్య, తిరుపతి నగర కార్యదర్శి వేణు, నగర అధ్యక్షులు మునిరాజా, కుమార్ పాల్గొన్నారు.

ఒప్పందం ప్రకారమే చెల్లింపులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థిరాస్తి కొనుగోలు విషయంలో పట్టణంలోని గోపాలకష్ణాపురానికి చెందిన డేగా నాగ భూషణమ్మకు ముందస్తుగా చేసుకున్న ఒప్పందం ప్రకారమే నగదు చెల్లింపులు చేశామనీ, తీరా వారి కుటుంబీకులు అడ్డం తిరగడం అన్యాయమని మాజీ కౌన్సిలర్, రియల్టర్ ఆర్కాడ్ ముత్తు వాపోయారు. కోర్టు పరిధిలోని స్థిరాస్తి కొనుగోలు అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలని టీడీపీ, జనసేన పార్టీలు చూడటం బాధాకరమని వాపోయారు. ముత్తు, ఆయన వ్యాపార మిత్రులు సుబ్రమణ్యం రెడ్డి, కంచి గురవయ్యలు బుధవారం స్థానిక శ్రీకాళ హస్తి ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాగభూషణమ్మ వద్ద కొనుగోలు చేసిన సుమారు 15 వేల చదరపు అడుగుల ఆస్తిపై జనసేన, టీడీపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాన్ని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆపాదించాలని చూడటం అవివేకమన్నారు. ఆ స్థలంపై ఉన్న కోర్టు వివాదాల దష్ట్యా ఒక చదరపు అడుగు స్థలాన్ని రూ.వెయ్యికే కొనుగోలు చేస్తున్నట్లు, ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. స్థిరాస్తి మొత్తానికి రూ.1.80 కోట్లు చెల్లించాల్సి ఉండగా తాము మూడు దఫాల్లో రూ.50 లక్షలు చెల్లించినట్లు తెలియపరిచారు. కోర్టు వివాదం పరిష్కారానికి సుమారు రూ.20 లక్షలకు పైగా ఖర్చు చేసి నాగభూషణమ్మపై డిక్రీ తెచ్చినట్లు చెప్పుకొచ్చారు. తక్కిన నగదు కూడా చెల్లించేస్తామనీ, రిజిస్ట్రేషన్ కు రావాలని కోరుతుంటే నాగభూషణమ్మ, ఆమె అల్లుళ్లు కుంటి సాకులు చెబుతూ అడ్డం తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి న్యాయమని వారిని నీలదీస్తే వారిపై దౌర్జన్యం చేస్తున్నారనీ, వీరంతా బియ్యపు మధుసూదన్ రెడ్డి మనుషులంటూ దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ ఆస్తి కొనుగోలులో టీడీపీ, వైసీపీ కి చెందిన వారు కూడా ఉన్నారనీ, అయితే జనసేన వినుత, చంద్రబాబు, టీడీపీ సుధీర్ రెడ్డిలు తమ రాజకీయ పబ్బం కోసం ఇలా మాట్లాడటం అన్యాయమని వాపోయారు. నాగభూషణమ్మ, ఆమె కుమార్తెలు, అల్లుళ్ళ మాట మార్చడంపై తాము కోర్టుకెళ్ళామనీ, లీగల్ అంశంలోకి రాజకీయాలు ఎందుకు జొప్పిస్తారని ప్రశ్నించారు. ఇకపై ఈ విషయంపై దుష్ప్రచారం చేస్తే వారిపై కూడా న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైసీపీతోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: వైసీపీతోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి జరిగిందని వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్ధూమ్ మొహిద్దీన్ అన్నారు. బుధవారం పట్టణంలోని దర్గా వీధిలో గల వైసీపీ మైనారిటీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజలంతా జేజేలు పలుకుతుంటే ఓర్వలేని చంద్రబాబు, వారి మద్దతుదారులు ప్రజలను మభ్య పెట్టే విధంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీరి ఆగడాలు ఏ మేరకు శృతిమించాయంటే అనుక్షణం ప్రజా రక్షణలో వుండే పోలీసుల మీద కూడా దాడి చేయించే విధంగా తయారయ్యిందని, అంతే కాక ప్రతి రోజూ వారి అనుకూల మీడియా ద్వారా విషం కక్కుతున్నారని మండిపడ్డారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్, షాకిర్, యస్దాని, వేణు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించడంలో మొదటి స్థానం

ప్రజాశక్తి-దొరవారిసత్రం: ఉపాధి హామీ పనులు కల్పించడంలో జిల్లాలో దొరవారిసత్రం మండలం మొదటి స్థానం దక్కించుకుందని స్థానిక ఎంపీడీవో సింగయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనిదినాల కల్పనలో 2023-24 సంవత్సరంలో వరుసగా నాలుగవ నెల అనగా 2023 జులైలో కూడా జిల్లాలో దొరవారిసత్రం మండలం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. మండలంలోని 22 పంచాయతీలలో గత జులై నెలలో 6320 కుటుంబాలకు 1,13,739 రోజుల పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో దొరవారిసత్రం మండలంలో 1,13,739 రోజుల పని దినాలు కల్పించి మొదటి స్థానంలో నిలవగా, బాలాయపల్లి మండలంలో 1,11,702 రోజుల పని దినాలను కల్పించి రెండో స్థానం దక్కించుకున్నట్లు తెలిపారు. పనిచేయని కుటుంబాలకు కూడా పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఎస్‌కెఆర్ డిగ్రీ కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం దేశ వ్యాప్తంగా చేపట్టిన ఆజాది కా అమత్ మహోత్సవాల్లో భాగంగా మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం స్థానిక ఎస్‌కెఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. అనంతరం కళశాలలో అధ్యాపకులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, ప్రతి ఒక్కరూ విధిగా చెట్లు నాటి, వాటి పరిరక్షణకై కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోవిందు సురేంద్ర మాట్లాడుతూ చెట్లకు, మనిషికి అవినాభావ సంబంధాలు ఉన్నాయన్నారు. మనిషి ఆరోగ్యంగా మంచి గాలిని స్వీకరించాలంటే ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను తీసుకోలేమన్నారు. కానీ ఒక చెట్టు ద్వారా ఎంతో స్వచ్ఛమైన గాలిని తీసుకోవచ్చని వారు తెలిపారు. ప్రిన్సిపల్ డా.పి. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డా.వై.శ్రీనివాసులు, కోఆర్డినేటర్ డా.శివప్రసాద్, డా.గోవిందు సురేంద్ర, వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో నడిపించడమే ప్రథమ కర్తవ్యం

ప్రజాశక్తి-క్యాంపస్: ఆజాదీకా అమృత మహోత్సవం ముగింపు వేడుకల్లో భాగంగా ఆగస్టు 9 నుండి 15 వ తేదీల మధ్య భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు 3, 5, 6 సంయుక్త ఆధ్వర్యంలో, కమ్మపల్లిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసుధ వందన్ కింద 75 మొక్కలు నాటి, వీరన్ కా వందనం కింద భారత సైనిక దళంలో 30 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించి సుబేదార్ గా పదవీ విరమణ చేసిన కరుణానందన్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి మాట్లాడుతూ ఇది భారత జాతిని మేల్కొల్పే మహొత్సవమని, భారతీయులందరూ జాతి సమైక్యతకి, ప్రగతికి బాధ్యతాయుతంగా కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు డా. నీరజ, డా.మాధవి, డా. బేబి ప్రసన్న మాట్లాడుతూ బ్రిటీష్ కబంధ హస్తాలలో ఉన్న భారత మాతవిముక్తి కోసం ఎందరో మహనుభావులు తమ ప్రాణాలను సైతం తణప్రాయంగా త్యాగం చేసిన ఫలితమే ఈనాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్రం అని, యువత స్వేచ్ఛను దుర్వినియోగం కనీయక, దేశ ప్రగతికి, రక్షణకు వినియోగించాలని ఆకాంక్షించారు. పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-పెళ్లకూరు: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెళ్లకూరు మండలాల్లోని మాదిగ పల్లెల్లో ఎంఆర్‌పీఎస్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య, మాదిగ విద్యార్థుల సమాఖ్య గ్రామ కమిటీలను నిర్మిస్తూ ఈనెల మూడవ వారంలో హైదరాబాద్‌లో జరుగు మాదిగల విశ్వరూప మహాసభకు పెద్ద ఎత్తున గ్రామాల నుంచి తరలిరావాలని ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ బుధవారం పేర్కొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని రాజులపాలెం పంచాయతీ రాజులపాలెం ఎస్టీ కాలనీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పేడు మండల ఇన్‌ఛార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి నేతృత్వంలో గత కొద్దిరోజులుగా ఎస్టీ కాలనీవాసులను బాధిస్తున్న తాగునీటి సమస్యకు బోర్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీవాసులు ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేశారు.

మాతృభూమి కోసం జీవించడమే నిజమైన నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మాతృభూమి కోసం జీవించడమే నిజమైన నివాళులని రాష్ట్ర పర్యాటక సాంస్కతిక వ్యవహారాల యువజన సర్వీసు, క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు నా దేశం-నా మట్టి, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని బుధవారం నగరి నియోజకవర్గ పరిధిలోని వడమాలపేట మండలం టి.సి.అగ్రహా రం గ్రామ పంచాయతీ మండల ప్రజా పరిషత్ ప్రాథమికో న్నత పాఠశాల ఆవరణలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వైఎస్ విజయలక్ష్మిచైతన్య, ఉపాధి హామీ పథక సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్, టూరిజం రీజనల్ డైరెక్టరు రమణ ప్రసాద్, యంపిడిఒ పి.భానుమూర్తి, తహసీల్దారు ఐ.సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యాధికారులు అందరూ వారి పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాల్లోనూ, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, ఇంటి వద్ద అర్హులైన పిల్లలందరికీ (1 నుంచి 19 సంవత్సరాల వరకు) నులి పురుగుల నిర్మూలన మాత్రలు అందే విధంగా, ఈ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సజావుగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓ లు, పర్యవేక్షక సిబ్బంది వారి వారి ఏరియాల్లోని లబ్ధిదారులకు మాత్రలు అందేలా, లబ్ధిదారుల (మాత్రలు పంపిణీ చేసిన) పేర్లు లైన్ లిస్ట్ తయారు చేసి రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లా అధికారులకు తప్పనిసరిగా పంపేలా తగు చర్యలు తీసుకొని, జిల్లా కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.

మాతృశ్రీలో బోధన ఉన్నత స్థాయికి చేరుస్తుంది

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాతృశ్రీ పాఠశాలలోని విద్యా బోధన విద్యా ర్థులను ఉన్నతమైన రంగాలలో నిలపడానికి ఎంతగానో ఉపకరిస్తుందని పాఠశాల ఛైర్మన్ కె. సుధాకర్ నాయుడు అన్నారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని రైల్వే కాలనీలో గల మాతృశ్రీ పాఠశాలలో ఇటీవల తపాలా శాఖలో ఉద్యోగాలు సాధించిన 2019-20 బ్యాచ్ కు చెందిన చైతన్య, వంశీలను ప్రత్యేకంగా అభినందించారు. మాతృశ్రీ పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతి కోసం నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులతో బోధన చేయిస్తున్నామని, ఈ విద్యా బోధనతోనే చైతన్య వంశీ పోస్ట్ మాన్, పోస్ట్ మాస్టర్ ఉద్యోగాలను సాధించారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రుల కృషిని ప్రత్యేకంగా కొనియాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

బుచ్చినాయుడు కండ్రిగ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆడికృత్తికను పురస్కరించుకుని విజ్ఞాన గిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యంస్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు సేవలందించారు. ఉదయం 4.30 నుండి రాత్రి వరకు తరలివచ్చిన భక్తులకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బాబు అగ్రహారం, సరస్వతి బాయ్, భాస్కర్ పేట పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు 150 మంది సేవలందించారు. ఈ కార్యక్రమాన్ని స్కౌట్స్ రాష్ట్ర మండలి మాజీ సభ్యులు టి. రమేష్ బాబు పర్యవేక్షించగా గైడ్ కెప్టెన్లు నిర్మల, సావిత్రి, సులోచన, స్కౌట్స్ మాస్టర్లు ఎస్ కె. అజారుద్దీన్, సుబ్రమణ్యం, ధనుష్, వెంకటేష్, రోవర్లు మహేంద్ర, విద్యాసాగర్, మాణికంఠ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో బుధవారం ఆడికృత్తిక పర్వదినాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హరో హర నామస్వరణతో శ్రీకాళహస్తిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి ముక్కు తీర్చుకోవటానికి భక్తులు భక్తిశ్రద్ధలతో కావిడి ఉత్సవాలతో వెళ్లారు. ఇళ్ల వద్దనే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఆడికత్తిక పర్వదిన శోభ సంతరించుకుంది.

మహిళా వర్సిటీలో విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఐదు సంవత్సరాల ఆంత్రోపాలజీ కోర్సును రద్దు చేస్తున్నారని వదంతితో విద్యార్థినులు పరిపాలన భవనం వద్ద బుధవారం డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ యాజమాన్యం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ కోర్సు రద్దు చేయడం ద్వారా తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీ ఉన్నతాధికారులు, కులసచివులు ఆచార్య ఎన్.రజిని స్పందిస్తూ ఆంత్రోపాలజీ కోర్సును కొత్తగా, నూతనంగా ఉన్నత విద్యామండలి ఆదేశాలు, సూచనలకు అనుగుణంగా రూపొందించి కొనసాగిస్తామని అన్నారు. ప్రస్తుతం కోర్సును చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి పరిస్థితుల్లో నష్టం వాటిల్లదని వారికి కోర్సును పూర్తి చేసేందుకు ఎటువంటి అడ్డంకులు లేవన్నారు. విద్యార్థులకు కోర్సు పూర్తయిన వెంటనే సర్టిఫికెట్లను కచ్చితంగా అందజేస్తామని విద్యార్థులకు చెప్పారు. ఈ కోర్సులో సరికొత్త ఒరవడులను తీసుకొస్తూ, దేశంలోని అత్యుత్తమమైన కోచింగ్ సెంటర్లలో పనిచేసే అత్యంత సీనియర్ మేధావులు, నిపుణులచే తరగతులను నిర్వహించేందుకు కషి చేస్తామన్నారు. విద్యార్థినులు ఎటువంటి అపోహలను నమ్మవద్దని, అనవసరమైన విషయాలతో తమ బుర్రలను పాడు చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులకు పూర్తిస్థాయి కోర్స్ భద్రత, సర్టిఫికెట్ల అంశం తమ పరిధిలోకి వస్తుందని విద్యార్థులకు కచ్చితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాపాయంలో మహిళ

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండల కేంద్రానికి చెందిన చింతల శంకరమ్మ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన మందులు పంపిణీ చేయడంతో ఆమె పరిస్థితి ఆందోళనకు గురైన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.

శంకరమ్మ ఆవేదన...

ఆమె మాట్లాడుతూ కాలం చెల్లిన మందులు ఇచ్చారయ్య అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రికి వెళ్తే కాలం చెల్లిన మందులు ఇచ్చారయ్య అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం గుండెల్లో నొప్పిగా ఉండడంతో స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళగా అక్కడ వైద్య రాలు పరీక్షించి మందులు రాశారన్నారు. ఆ చీటీ తీసుకుని వెళ్లి మందులు పంపిణీ చేసే వారి దగ్గర ఇవ్వగా కాలం చెల్లిన మందులు ఇచ్చారని తెలిపారు. చదువురాని తాను ఆ మందులు వేసుకోవడంతో ఒళ్లంతా వాపు వచ్చిందని ఎందువలన ఇలా జరిగిందని ఆ మందులు తీసుకుని వెళ్లి చుట్టు పక్కల వారికి చూపించగా మందులు కాలం చెల్లినవిగా చెప్పారన్నారు. ఇదే విషయమై ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్లి అక్కడ వైద్యులను సిబ్బందిని అడుగుగా ఒక్కరు కూడా పట్టించుకోలేదన్నారు. బాలాయపల్లి ఆరోగ్య కేంద్రంలో వైద్యుల నిర్లక్ష్య ధోరణి, సిబ్బంది అలసత్వం పై ఉన్నతాధికారుల విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నేర్పాకోట గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత ప్రసాద్ రెడ్డి అనారోగ్యానికి గురికావడంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రసాద్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసాద్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు విద్యానాథ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ హరినాథ్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, నాయకులు తులసి, మునిరాజా పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ...

ప్రజాశక్తి-కోట: స్థానిక పట్టణానికి చెందిన వైసీపీ మైనారిటీ నాయకుడు, కోట బిట్-2 ఎంపీటీసీ షేక్ మొబీన్ బాషా ఇటీవల కుటుంబ సభ్యులతో కలిసి కారులో మద్రాసుకు వెళుతూ మార్గ మధ్యలో దొరవారి సత్రం వద్ద ప్రమాదవశాత్తు కారు బోల్తా పడి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీంతో మొబీన్ బాషాను ఆయన ఇంటికి వెళ్లి పలువురు వైసీపీ నాయకులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో షేక్ మొబీన్ బాషాను బుధవారం నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ పరామర్శించారు. కోటలోని మొబీన్ బాషా నివాసానికి వెళ్లి ఆరోగ్య విషయాలపై ఆయన ఆరా తీశారు. వైసీపీ నాయకులు వజ్జా రామచంద్రా రెడ్డి, బురదగాలి కొత్తపాలెం రాజా రెడ్డి, కాంద్రా గిరిబాబు రెడ్డి, చిట్టమూరు భాస్కర్ రెడ్డి, కూచివాడ పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఏలూరు రాకేష్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు గర్భిణులకు పౌష్టికాహారం, పండ్లు, మజ్జిగ, భోజనం అందించారు. జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ ఉగుమూడి సంధ్యా మామ గురునాథం, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, కాటూరి ఎంపీటీసీ రవి, వైసీపీ నాయకులు జి గురవయ్య తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అమ్మవారి సేవలో గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం బంగారెడ్డి కండ్రిగ జాతర సందర్భంగా బుధవారం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు పొంగళ్ళు పెట్టుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవానికి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించడంతో ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు ప్రత్యేక పూజలు చేయించి, ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి మర్యాదలు చేశారు. కార్యక్రమంలో టిడిపి జానా వెంకటయ్య, ఉమాపతి, నాయకులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-దొరవారిసత్రం: ప్రతి గర్భిణి క్రమం తప్పకుండా గర్భం దాల్చిన నెల నుంచి వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ పళనిరాజ్ పేర్కొన్నారు. బుధవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద గర్భిణులకు పరీక్షలు నిర్వహించి, పలు సూచనలు చేశారు. అనంతరం డాక్టర్ పళనిరాజ్ మాట్లాడుతూ ప్రతి నెలలో 9వ తేదీన జరిగే ఈ కార్యక్రమంలో గర్భిణులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా రక్తహీనతకు గురికాకుండా ఐరన్ పోలింగ్ మాత్రలు వాడుతూ, ఐరన్ కలిగిన ఆకుకూరలు ఆహారంగా తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ సంపూర్ణమ్మ, పద్మావతి, మైథిలి, గోపికిరణ్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నేరాలు.. ఘోరాలు

హత్య కేసులో నేరస్తుడికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/నాగలాపురం: ఆరేళ్ళ క్రితం జరిగిన ఓ హత్య కేసులో నేరస్తుడికి శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా కోర్టు బుధవారం జీవిత ఖైదు విధించింది. వివరాల్లోకి వెళితే... నాగలాపురం మండలం నందనంకు చెందిన సూర్య అలియాస్ సూరి, పిచ్చాటూరు మండలంకు చెందిన అడివి, కొడియంబేడుకు చెందిన గజేంద్రన్ నందనంలోని ఓ మద్యం దుకాణం వద్ద 2017 మే 1న గొడవపడ్డారు. ఈ గొడవలో గజేంద్రన్‌ను సూరి తనతో తెచ్చుకున్న కత్తితో హతమార్చాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు హత్యకు సంబంధించిన అన్ని ఆధారాలను కోర్టుకు సమర్పించారు. బుధవారం శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా కోర్టులో హత్య కేసు పై వాదనలు జరగగా, సాక్షాధారాలను బట్టి నిందితుడిగా ఉన్న సూరిని న్యాయమూర్తి అన్వర్ బాషా నేరస్తుడిగా పరిగణిస్తూ జీవిత ఖైదు విధించారు. శ్రీకాళహస్తిలో జిల్లా కోర్టు ఏర్పడిన తదనంతరం ఓ నేరస్థుడికి జీవిత ఖైదు పడటం ఇదే ప్రప్రథమం.

మాజీ సర్పంచ్ దంపతులకు నివాళి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలం తొర్రూరు పంచాయతీ మాజీ సర్పంచ్ క్రిష్ణయ్య, నందకుమారి దంపతులు రోడ్డు ప్రమాదంలో గత మంగళవారం మరణించిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ బుధవారం సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రవికుమార్, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నానాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-రేణిగుంట: మండలంలోని ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఉదయ సంతోష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని వెంకటాపురం పంచాయతీ సిఆర్ఎస్ వర్క్ షాప్ వెనుక ఉన్న కడపకు చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి తమది అన్నట్లుగా నాటిన బోర్డులను రెవెన్యూ సిబ్బంది తీసేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో భూకబ్జాదారుల ఆగడాలు శతిమించి పోతున్నాయన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కొరడా ఝులిపిస్తామన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలపై రెవెన్యూ నిఘా ఉంటుందని, కబ్జాకు పాల్పడితే చూస్తూ సహించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోట: స్థానిక ఆర్ఆర్‌టి సినిమా థియేటర్ ప్రాంగణంలో ప్రిన్స్ మహేష్ బాబు అభిమానుల ఆధ్వర్యంలో మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం నిరుపేదలకు, వృద్ధులకు, వికలాంగులకు హెడ్ కానిస్టేబుల్ చేతుల మీదుగా దుప్పట్లు, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ప్రిన్స్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు అనవసరపు ఖర్చుతో ఆర్భాటాలు చేయకుండా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం పేదలకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని నిరుపేదలకు, అభాగ్యులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్స్ మహేష్ బాబు అభిమానులు మీజూరు చంద్ర ప్రకాష్, కర్లపూడి కిషోర్, ఇన్నమాల సురేష్, నీలి గోపి, చందు, సునీల్, కిట్టు, కె.రమేష్, ఆదర్శ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-క్యాంపస్: స్థానిక ఎస్వీయూలోని ఇ బ్లాక్ లో ఏఐఎస్ఎఫ్ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి బండి చలపతి ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. యూనివర్సిటీ అధ్యక్షులు వేణు, ఉపాధ్యక్షులుగా యువ, యోగేష్, రవి, సురేంద్రలను, యూనివర్సిటీ కార్యదర్శిగా సుందర్ రాజు, సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, రంజిత్, కోశాధికారిగా గిరిరాజులను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిన్న, ప్రవీణ్, నవీన్, హరి పాల్గొన్నారు.

In the Court of the Hon'ble Additional Senior Civil Judge of Tirupati

I.P.No. 34/2022

S.Munirathnam Reddy ...Petitioner/Debtor

V/s

D.Sivasankar Reddy & 13 Others ...Respondents/Creditors

I.P.NOTICE TO RESPONDENT NO.6

R6) A.Usha W/o not known residing at D.No.17-2-89, Poola Street, Tirupati, Chittoor District, Cell: 8374543180

Please take I.P Notice in the above case, the case is posted to 06.09.2023 of I.P Notice and for your appearance i.e., Respondent No.6 before this Hon'ble court. Please be present on 06.09.2023 on 10.30 A.M., Otherwise, the matter/case will be decide as ex-party.

VELLORE G.GANESH
Advocate, Tirupati. Mob: 9849144819